నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర
ఆదివారం 19-11-2023 పేజీలు 7
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం శ్రీకాకుళం



## బిగ్ స్క్రీన్‌పై ప్రపంచ కప్ లైవ్

**-పకడ్బందీ ఏర్పాట్లు : విశాఖ డీసీపీ కె.శ్రీనివాసరావు**

**విశాఖపట్నం, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** ఇండియా ఆస్ట్రేలియా మధ్య జరిగే ప్రపంచ కప్ లైవ్ కార్యక్రమాన్ని బీచ్‌రోడ్డులోని మూడు బిగ్ ఎస్ఈడి స్క్రీన్ లలో ఏర్పాటు చేస్తున్న రీత్యా ట్రాఫిక్ నిబంధనలను పకడ్బందీగా అమలు చేస్తున్నట్టు డీసీపీ కె శ్రీనివాసరావు వెల్లడించారు. ఈ మేరకు శనివారం కమిషనరేట్ పరిధిలోని కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దీంతో పాటు ఈనెల 23న పీఎం పాలెంలోని క్రికెట్ స్టేడియంలో ఇండియా - ఆస్ట్రేలియా మధ్య జరిగే టీ- 20 క్రికెట్ మ్యాచ్కు కూడా ట్రాఫిక్ నియమాలు అమలు చేస్తున్నా మన్నారు. ఇప్పటికే ఆన్ లైన్, ఆఫ్లైన్లో టికెట్లు విక్రయించడం జరుగు తుందని తెలిపారు. క్రికెట్ అభిమానులు నకిలీ టికెట్లు కొని మోసపోవద్దని ఆయన సూచించారు. ఒరిజినల్ టికెట్ చింపితే మధ్యలో లేయర్ ఉంటుందని, బార్ కోడ్ పెడితే మ్యూజిక్ వస్తుందని వివరించారు. నకిలీ టికెట్లతో స్టేడియంలోకి ప్రవేశిస్తే వారిపై కేసులు నమోదు చేసి చర్యలు మిగతా 2లో

## కరువు మండలాలపై సీఎం దృష్టికి తీసుకువెళ్తా!

**విశాఖ జెడ్పీ సర్వ సభ్య సమావేశంలో మంత్రి గుడివాడ**



**విశాఖపట్నం, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ పేర్కొన్నారు. ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి రూపకల్పన చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రికి, ఇందులో భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్న వైద్యులకు, సిబ్బందికి సభ్యుల తరపున కృతజ్ఞతలు తెలియ జేస్తున్నట్లు చెప్పారు. స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ జె.సుభద్ర అధ్యక్షతన శనివారం జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఐ.టి శాఖ మంత్రి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం క్రింద రాష్ట్రంలోని ప్రతి గృహాన్ని సందర్శించి కుటుంబసభ్యులకు పరీక్షలు నిర్వహించి రోగులను గుర్తించి, వారికి అవసరమైన వైద్యాన్ని, శస్త్రచికిత్సలు జరిపి ఉచితంగా మందులు పంపిణీ చేసి రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి తపన పడుతున్నారని తెలిపారు. నవంబర్ 3వ తేదీ నాటికి ఈ కార్యక్రమం క్రింద రాష్ట్రంలోని ఒక కోటి పది లక్షల గృహాలను సందర్శించడం జరిగిందని, వచ్చే మాసంతో ముగియ నుందని అన్నారు. ఇది నిరంతర కార్యక్రమమని, మరలా జనవరి నుండి మండలాల వారీగా వైద్యులను పంపి కొనసాగనున్నట్లు తెలిపారు. అనంతరం వ్యవసాయ శాఖను సమీక్షిస్తూ సెప్టెంబర్ మాసానికి సగటు మిగతా 2లో

## జగన్ సీఎం అయ్యాకే..
# ఉత్తరాంధ్రకు స్వాతంత్ర్యం

**-హార్బర్లు, పోర్టులతో మత్స్యకారుల ఆత్మగౌరవాన్ని చాటిన జగన్**
**-చంద్రబాబు హయాంలో ఒక్క పోర్టునైనా మంజూరు చేశారా? -విశాఖ తూర్పులో సామాజిక సాధికార బస్సు యాత్రలో ప్రసంగించిన మంత్రులు విశ్వరూప్, సీదిరి అప్పలరాజు, గుడివాడ**

**విశాఖపట్నం, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** సామాజిక సాధికార బస్సు యాత్ర విశాఖ తూర్పు నియోజకవర్గంలో ఉత్సాహంగా ఉరకలేస్తూ సాగింది. ఆరిలోవలోని స్వర్గీయ వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నేతలు నివాళులు అర్పించారు. అనంతరం తోటగరువులోని జీవీఎంసీ స్కూల్ లో నాడు - నేడు ద్వారా చేపట్టిన పనులను పరిశీలించారు. తర్వాత బస్సు యాత్ర ర్యాలీగా సాగుతూ ఎంవీపీ కాలనీలోని ఏ ఎస్ రాజా కాలేజీ గ్రౌండ్ కు చేరుకుంది. ఇక్కడ జరిగిన బహిరంగ సభకు భారీ ఎత్తున జనం తరలి వచ్చారు. రాష్ట్ర మంత్రులు విశ్వరూప్, సీదిరి అప్పలరాజు, గుడివాడ అమర్ నాథ్, ఎమ్మెల్యేలు అనిల్ కుమార్ యాదవ్, వాసుపల్లి గణేశ్ కుమార్, కరణం ధర్మశ్రీ హాజరయ్యారు.

**సామజిక న్యాయానికి ఛాంపియన్ జగన్ మోహన్ రెడ్డి :**

ఈ సందర్బంగా బహిరంగ సభలో మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు చేసిన పాలనకు, జగన్ మోహన్ రెడ్డి చేసిన నాలుగున్నరేళ్ల పాలన మధ్య వ్యత్యాసాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. మైనార్టీలకు, గిరిజనులకు మంత్రి పదవి నాలుగున్నరేళ్లపాటు ఇవ్వకుండా సామాజిక అన్యాయం చంద్రబాబు ఇస్తే, జగన్ అన్ని వర్గాలకు కేబినెట్ లో స్థానం కల్పించడంతో పాటుగా డిప్యూటీ సీఎం పదవులిచ్చిన సామాజిక న్యాయం చేసారని వివరించారు. మరోసారి జగన్ సీఎం కాకపోతే ఎస్టీలు, ఎస్సీలు, బీసీలు, మైనార్టీలు తీవ్రంగా నష్ట పోయే ప్రమాదం ఉన్నందున మరోసారి మళ్లీ ఆయన్ను ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని విశ్వరూప్ అన్నారు. పశుసంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ, మత్స్యకారుల సమస్యలు చెప్పుకోవడానికి చంద్రబాబు సీఎంగా ఉన్న



సమయంలో వెళితే ఫినిష్ చేస్తానని బెదిరించి అవమానపరిచిన ఘటన ఇప్పటికీ అందరినీ కలిచి వేస్తోందన్నారు. చంద్రబాబు మూడుసార్లు ముఖ్యమంత్రిగా పని చేసిన కాలంలో ఏనాడైనా సరే మత్స్యకారుల కోసం ఒక్క హార్బర్ ను అయినా సరే నిర్మాణం చేపట్టారా అని ప్రశ్నించారు. ఈ నాలుగున్నరేళ్ల పాలనలో 10 హార్బర్ లు, 4 పోర్టులు ఇచ్చి మత్స్యకారుల ఆత్మగౌరవాన్ని జగన్ చాటి దేశానికి చెప్పారని వెల్లడించారు. ఏ పథకానికి నోచుకోని ఆ చంద్రబాబు పాలన ఎక్కడ, అర్హులైన వారందరికీ ఇళ్లకే వచ్చి లబ్ధి చేకూరుస్తున్న జగన్ పాలన ఎక్కడ, ఎంత వ్యత్యాసం ఉన్నదో ప్రజలు ఆలోచించాలని మంత్రి అప్పలరాజు మిగతా 2లో

## బీఆర్‌టీఎస్ రోడ్డు విస్తరణలో ఉద్రిక్తత

**- 200 మంది పోలీసు బలగాలు**
**- నిర్మాణాల కూల్చివేతపై ఆందోళన, నేతల అరెస్టు**



**సింహాచలం, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** పెందుర్తి సింహాచలం కారిడార్ బీఆర్టీ ఎస్ రహదారి విస్తరణ పను ల్లో ఉద్రిక్తత నెలకొంది. 98 వార్డు పాత అడివివరం వద్ద రహదారికి ఇరువైపులా ఉన్న నిర్మాణాలను తొలగిస్తున్న నేపథ్యంలో ఈ ఘటన చోటుచేసుకుంది. జీ వి ఎం సి అధికారులు, సుమారు 200 మంది పోలీసు బలగాల్ని మోహరించి భారీ డౌజర్ల సాయంతో కూల్చివేతకు సిద్ధపడ్డ నేపథ్యంలో బాధితులు, నాయకులు అడ్డుకున్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కూల్చి వేతల చేపట్టడానికి వీలులేదంటూ బాధితులు ఆందోళనకు దిగారు. స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ బెహరా భాస్కరరావు, వార్డు కార్పొరేటర్ పి వరహానారసింహం, ఎర్ర వరంబాబు, అడివివరం సొసైటీ అధ్యక్షుడు కర్రి అప్పలస్వామి, టిడిపి నాయకుడు పాసర్ల ప్రసాద్, జనసేన ఇంచార్జీ పంచకర్ల సందీప్ తో పాటు పలువురు ఆందోళనలో పాల్గొన్నారు. టి డి ఆర్ లు ఇవ్వలేదని అధికారులతో నేతలు వాదనకు దిగారు. టి డి ఆర్ లు ఇస్తున్న తీసుకోవడం లేదని అధికారులు నిలదీశారు. ఇరువర్గాల మధ్య వాదనలు తారాస్థాయికి చేరుకోవడం తో తోపులాటలు జరిగాయి. ఈ క్రమంలో పోలీసు అధికారులు రంగంలోకి దిగి అదుచేసే ప్రయత్నం చేసిన పరిస్థితి కొలిక్కిరాలేదు. ఈక్రమంలో పోలీసులు నేతలను అదుపులోకి తీసుకుని పోలీసు స్టేషన్ కి తరలించారు. ఈ సందర్భంగా బాధిత నేతలు మాట్లాడుతూ శాసన సభ్యుడుని తప్పుదారి పట్టించి మిగతా 2లో

## బాలలు.. భావి భారతావనికి
# ప్రతిబింబాలు!

**-స్ఫూర్తి నింపిన బాలల హక్కుల వారోత్సవాలు**
**: ఏపీ శాసన సభాపతి తమ్మినేని సీతారాం**



**శ్రీకాకుళం, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** బాలలు భావి భారతావనికి ప్రతిబింబాలని ఏపీ శాసన సభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. శనివారం శ్రీకాకుళం కొత్త రోడ్ వద్ద శాంతి కన్వెన్షన్ లో ఏపీ బాలల హక్కుల కమీషన్ సభ్యులు గొండు సీతారాం ఆధ్వర్యంలో జరిగిన బాలల హక్కుల వారోత్సవాల కార్యక్రమంలో సభాపతి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ముందుగా జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలల హక్కులు అమలు లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందు%శీ%దన్నారు. బాలల పరిరక్షణ,అభివృద్ధి విషయాల్లో ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ద వహిస్తున్నారన్నారు. పాఠశాలల అభివృద్ధి కోసం నాడు-నేడు వంటి బృహత్తర కార్యక్రమం కు శ్రీకారం చుట్టారన్నారు. పాఠశాలల మౌలిక సదుపాయల కల్పనలో సీఎం చొరవ అమోఘం అన్నారు. ఐక్యరాజ్య సమితి సభ్యదేశాల తీర్మాణంతో బాలల హక్కుల ఒడంబడికను (కన్వెన్షన్ ఆఫ్ ది రైట్స్ ఆఫ్ ది చిల్డ్రన్) ఆమోదించిన అనంతరం 1992 నుండి అట్టి నిబంధనలు భారత దేశం అమలు చేస్తుందని గుర్తు చేశారు. జీవించే హక్కు,రక్షణ పొందే హక్కు,అభివృద్ధి చెందే హక్కు,పాల్గొనే హక్కు ప్రధానమైనవన్నారు. అయితే ఆడపిల్లల పట్ల వివక్ష చూపెడుతూ గర్భస్థ లింగ నిర్ధారణ ద్వారా పుట్టబోయేది ఆడా,మగ తెలుసుకొని,ఆడ పిల్ల అని తెలిస్తే భ్రూణ హత్యలకు పాల్పడడం బాధాకరమ న్నారు. తద్వారా జీవించే హక్కును కోల్పోతున్నారన్నారు. ప్రపంచం శాస్త్ర సాంకేతిక రంగాల్లో మిగతా 2లో

# మా గోడు వినండి

**సమస్యలు పరిష్కరించాలంటూ గాజువాక సమీక్షలో కమిషనర్‌కు వినతి**



**గాజువాక, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** విశాఖ నగర పరిధిలో వున్న గాజువాక జోన్ అభివృద్ధి పనులపై గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి అధ్యక్షతన ఆ జోన్ కార్పొరేటర్లు, జీవీఎంసీ అధికారులతో కలసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ గాజువాక జోనల్ కార్యాలయంలో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ, గాజువాకలో గల 17 పంచాయితీలు జివిఎంసిలో విలీనం అయినప్పటి నుండి సుమారు 10 సంవత్సరాల నుండి అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి స్థాయిలో జరగలేనందున పలు ప్రధాన సమస్యలు ఇప్పటికి పెండింగులో వున్నాయని జివిఎంసి కమీషనర్‌కు తెలిపారు. 20 వార్డు లు గల గాజువాక అభివృద్ధి చాలా వెనుకబడి వుందని, భారీ వర్షాలకు పెద్ద గెడ్డలు పొంగి పొర్లడం వలన ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ప్రధానంగా గాజువాక పారిశ్రామిక ప్రాంతం అయినందున ఎక్కువ ఆదాయం గాజువాక నుండే జివిఎంసికి చేకూరుతుందన్నారు. గాజువాకలో పలు రోడ్లు, కాలువలు, పార్కు, స్మశాన వాటికలు, క్రీడాప్రాంగణాలు ఇప్పటికే జివిఎంసి కల్పించవలసి వున్నదని, ఆ దిశగా గాజువాక ప్రాంత జివిఎంసి కార్పోరేటర్‌లు వారి వారి వార్డులలో సమస్యలను విన్నవించుకొనుటకు శనివారం జరిగే ఈ సమావేశానికి రావడం జరిగిందని కమీషనర్‌కు శాసన సభ్యులు తెలిపారు. ఈ రోజు గాజువాక కార్పొరేటర్ లు తెలుపుతున్న సమస్యలను పరిష్కరించమని శాసన సభ్యులు కమీషనర్ ను కోరారు. అనంతరం కమీషనర్ మిగతా 2లో

## సమాజ పరిస్థితులు తెలుసుకోవడానికే కుల గణన

**విజయనగరం కలెక్టర్ నాగలక్ష్మి**



**విజయనగరం, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** సమాజంలోని వివిధ వర్గాల స్థితిగతులను తెలుసుకోవడానికే ప్రభుత్వం కులగణను చేపడుతోందని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి అన్నారు. కుల గణన-2023పై వివిధ కుల సంఘాలు, సంస్థల అభిప్రాయాలను తెలుసుకొనేందుకు స్థానిక డిఆర్‌డిఏ సమావేశ మందిరంలో శనివారం జిల్లా స్థాయి సదస్సును నిర్వహించారు. ఈ సదస్సును జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ప్రారంభిస్తూ, ఈ నెల 27 నుంచి జిల్లాలో అత్యంత పాదర్శకంగా, పకడ్బందీగా కుల గణనను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. దీనికోసం ఒక సమగ్ర ప్రణాళికను రూపొందించామన్నారు. దీనిని మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సలహాలు, సూచనలు అందజేయాలని కోరారు. సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి వారం రోజులపాటు సర్వే చేస్తారని చెప్పారు. మొత్తం మూడు విధాలైన వివరాలను సేకరిస్తారని తెలిపారు. దీనిపై ఇప్పటికే వలంటీర్ల ద్వారా ఇంటింటికీ ప్రచారాన్నిప్రారంభించామని తెలిపారు. సర్వే స్వచ్ఛందమేనని, వివరాల కోసం ఎవరినీ బలవంతం పెట్టడం గానీ, ఆధారాలను అడగడం గానీ ఉండదని స్పష్టం చేశారు. వివరాలను తెలిపిన తరువాత, ఆ కుటుంబానికి చెందిన ఎవరో ఒక వ్యక్తి వాటిని నిర్ధారిస్తూ బయోమెట్రిక్ వేయాల్సి ఉంటుందని చెప్పారు. సేకరించిన వివరాలు పూర్తి గోప్యంగా, భద్రంగా ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు. రాజాం శాసన సభ్యులు కంబాల జోగులు మాట్లాడుతూ, రాష్ట్రంలో కుల గణన చేపట్టాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి నిర్ణయించడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. వివిధ కులాల అభ్యున్నతి గురించి ఇప్పటికే కార్పొరేషన్లను ఏర్పాటు చేశారని తెలిపారు. కులగణన ద్వారా ఆయా వర్గాల జనాభాను బట్టి సంక్షేమ పథకాలను అమలు చేయడానికి వీలు కలుగుతుందని, తద్వారా సామాజిక సమతుల్యతకు దోహదం చేస్తుందని అన్నారు. ప్రతీ మిగతా 2లో

## రోడ్ల స్థితి మార్చలేనోళ్లు..ప్రజల స్థితిగతులు మార్చగలరా?

**-గతుకుల రోడ్లు.. గమ్యం చేరని ప్రయాణాలు! - పార్వతీపురంలో టీడీపీ, జనసేన నాయకుల నిలదీత**



పార్వతీపురం, నవంబర్ 18, మేజర్‌న్యూస్ : ఆనాటికి ఇల్లు ఊడ్చలేని నాయరాలు ఊరంతా ఊడ్చిందంట అన్న సామెత నేటి ప్రభుత్వ తీరుతో ప్రాచుర్యం పొందుతుందని రోడ్ల స్థితిగతులను మార్చలేని రాష్ట్ర ప్రభుత్వం పాలకులు ప్రజల జీవిత స్థితిగతులను అమాంతం మార్చేస్తామని చెప్పడం అంతే విడ్డూరంగా ఉందని కనీసం రోడ్ల మరమ్మతుకు కనీస నిధులు ప్రజల ప్రయాణ సౌకర్యాలు పట్టించుకోకుండా వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ప్రజల రాకపోకల కష్టాలను సృష్టిస్తుందని తెలుగుదేశం పార్టీ పార్వతీపురం నియోజకవర్గ ఇన్చార్జ్ బోనాల విజయ్ చంద్ర, జనసేన పార్టీ నియోజకవర్గ కన్వీనర్ ఆదాల మోహన్ రావు లు ఆరోపించారు. ప్రచార ఆర్భాటాల కోసం కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ప్రజల రవాణా సౌకర్యం నిమిత్తం కనీస నిధులను కేటాయించకపోవడం శోచనీయమని దుయ్యబట్టారు. శనివారం ఉదయం పార్వతీపురం నియోజకవర్గం లోని నిడగల్లు,జోగంపేట పంచాయతీల మధ్య రహదారి మార్గం, పార్వతిపురం మండలంలోని అడ్డాపూసల ప్రాంతంలోని రహదారి, పట్టణంలోని వైకాయం కాలనీ పరిధిలోని వెంకంపేట గోలీలు, మున్సిపల్ కార్యాలయం పరిసరాలు తదితర గోతుల మయమైన రోడ్ల పరిస్థితిని టిడిపి జనసేన నాయకులు, కార్యకర్తలు సంయుక్తంగా పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజల అవస్థలు పట్టలేని ప్రభుత్వం మనకు అవసరమా అంటూ ఎద్దేవా చేశారు. కోతులమయమైన రోడ్లతో రవాణా కష్టాలు పేదలకు తప్పడం లేదని కాయకష్టం చేసి కొనుక్కున్న వాహనాల జీవితకాలం అర్ధాంతరంగానే ముగిసి ద్విచక్రాలు మూలకు చేరుతున్నాయని ఫలితంగా వాహన యజమానులు ఆర్థికంగా నష్టపోతున్నారని రోడ్ల మూలంగా రిపేర్లు చోటుచేసుకుని ఆర్థిక నష్టాన్ని చవిచూస్తున్నారని అన్నారు. రోడ్డు మరమ్మతులు చేపట్టి పేదల రవాణా కష్టాలను కనీస స్థాయిలో తీర్చలేని రాష్ట్ర ప్రభుత్వం వైసీపీ పాలన ప్రజల స్థితిగతులను ఎలా మార్చగలుగుతుందని వాగ్దానాలు చేస్తున్నారని వాటిని ప్రజలు ఎలా నమ్ముతారని ప్రశ్నించారు. ముందుగా పట్టణ గ్రామాల్లో రోడ్లు కాలువలు మౌలిక సదుపాయాలు కల్పించాలని సమావేశాలలో గొప్పలు చెప్పుకుంటున్న ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు ఆది నాయకులు క్షేత్రస్థాయిలో ప్రజలు ఇబ్బంది పడుతున్న పరిస్థితిని అర్థం చేసుకొని స్థానిక సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టి ముందుకు వెళ్లాలని అన్నారు. గత నాలుగున్నర ఏళ్ల పాలనలో రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి మరి అధ్వాన్నంగా మారిందని పంచాయతీ పరిధిలో మరమ్మతులు చేపట్టాలంటే సర్పంచ్లకు ఆర్థిక పగ్గాలు లేకుండా పోయాయని ఎన్నాళ్లపాటు అప్పులు చేసి వాళ్ళు నెట్టుకొస్తారని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం శాకావారీగా ప్రకటించిన నిధులు ఆయా శాఖల పరిధిలో ఖర్చు చేయడానికి చర్యలు తీసుకోవాలని తప్ప ఈ ప్రభుత్వంలో ఆ పరిస్థితి లేదని దాని మూలంగానే కేంద్ర ప్రభుత్వం నుండి వస్తున్న నిధులు దారి మళ్ళీ ఉద్దేశం నెరవేరడం లేదని కేవలం ముఖ్యమంత్రి అన్న ఆలోచన వల్ల రాష్ట్రం అధోగతి పాలవుతుందని ఆరోపించారు. ముందుగా రోడ్లు మరమ్మతులు చేపట్టి ప్రమాదాలను నివారించి సామాన్య ప్రజల ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచాలని లేనిపక్షంలో భవిష్యత్తులో మరిన్ని ఆందోళన కార్యక్రమాలు టిడిపి జనసేన ఆధ్వర్యంలో చేపట్టక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు మాజీ మున్సిపల్ చైర్మన్ ద్వారపురెడ్డి శ్రీదేవి, పట్టణ పార్టీ అధ్యక్షులు రవికుమార్, టిడిపి సీనియర్ నాయకులు బార్నాల సీతారాం, గొట్టాపు వెంకట్ నాయుడు, వలజాన కృష్ణమూర్తి పాలకొండ రాజశేఖర్ జనసేన పార్టీ తరపున కార్యకర్తలు శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ఆ.. కార్పొరేటర్ చెప్పిందే వేదం

**ఆయన చేతిలో జీవీఎంసీ ఆస్తులు-అయినా పట్టించుకోని యంత్రాంగం-పాఠశాల భవనంలో వాటర్ ప్లాంట్**

**విశాఖపట్నం, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** ఆయనో కార్పొరేటర్... పైగా ప్రతిపక్షంలో ఉన్నారు. అయితేనేం తనకున్న పరిచయాలతో ఆయనకు నచ్చినట్టుగా వ్యవహరిస్తూ జీవీఎంసీ ఆస్తుల్ని ఆక్రమించేస్తున్నారు. ఇదే విషయమై స్థానికులకు పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేశారు. అయినా జీవీఎంసీ సిబ్బంది మిన్నకుండి పోతున్నారంటే ఆయన అధికారం ఏ పాటిదో అర్థం చేసుకోవచ్చు. తాను నిర్మిస్తున ఇంటి కోసం రహదారి కోసం ఏకంగా అక్కడున్న పాఠశాలనే కూల్చేశారనే ఆరోపణలున్నాయి. అంతటితో ఆగకుండా గేటును సైతం ఏర్పాటు చేసుకున్నాడు. అదే ప్రాంగణంలో మరో భవనాన్ని ఎన్టీఆర్ సృజల స్రవంతి పేరిట వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి నీటిని అమ్ముకుంటున్నారు.

**పాఠశాల స్థలం ఆక్రమణ**

పాఠశాల స్థలాన్ని సదరు కార్పొరేటర్ తన స్వప్రయోజనాల కోసం వాడుకుంటున్నారంటూ విమర్శలు వెల్లువెత్తాయి. పబ్లిక్ మీటింగ్‌లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తూ రాజకీయం చేస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. అక్కడ జరుగుతున్న తంతును అదే ప్రాంతానికి చెందిన కేవీ ముత్యాలరావు అనే వ్యక్తి ఆధారాలతో సహా ఇటీవల జీవీఎంసీలో నిర్వహించిన స్పందన ద్వారా కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్లాడు. అయినా జెడ్సీ కార్యాలయ సిబ్బంది నుంచి స్పందన లేదు. కార్పొరేటర్‌తో చేతులు కలిపి జీవీఎంసీ నీటిని ఆయనకు చెందిన వాటర్ ప్లాంట్‌కు సరఫరా చేస్తున్నారనే అనుమానాల్ని సిబ్బంది నివృత్తి చేయలేకపోతున్నారు. ప్లాంట్‌కు సంబంధించిన విద్యుత్ బిల్లు కూడా జీవీఎంసీయే చెల్లిస్తోందనే ఆరోపణలున్నాయి. కార్పొరేటర్ కనుసన్నల్లోనే మున్సిపల్ అధికారులు పని




చేస్తుండడాన్ని ప్రజా సంఘాలు సైతం విమర్శిస్తున్నాయి.

**69వ వార్డులో అన్నీ అక్రమాలే..**

జీవీఎంసీ 69వ వార్డు పరిధిలో అనేక అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని స్థానికులు జీవీఎంసీ దృష్టికి తీసుకు వెళ్లారు. సర్వే నంబర్ 93లో ఉన్న పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో దానిని కూల్చేశారు. అయితే ఖాళీ అయిన స్థలంలోకి అక్కడి ఓ కార్పొరేటర్ కాలు పెట్టి ఆక్రమణకు పాల్పడ్డారు. అయితే ప్రత్యామ్నాయంగా మరో వైపు స్థలం విడిచి పెట్టడంతో మిగతా 2లో

# ఆ కార్పొరేటర్ చెప్పిందే వేదం

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు సర్వే నిర్వహించినా పాఠశాల స్థలం పదిలంగా ఉన్నట్టు చూపించారంటున్నారు. సదరు కార్పొరేటర్ తన రాజకీయ అవసరాలకు వాడుకుంటూ ఫ్లెక్సీలు ప్రదర్శించడం ఇప్పుడు విమర్శలకు తావిచ్చింది. సమీపంలోని భవనంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి, సామగ్రి ఏర్పాటు చేయించి తన తండ్రి పేరిట ఆ ప్లాంట్‌ను నిర్వహిస్తున్నాడు. మున్సిపాలిటీ నీటికే వాటర్ మీటర్లు ఏర్పాటు చేసి సొమ్ము చేసుకుంటున్నారు. సేవ పేరిట నీటిని తక్కువకే విక్రయిస్తుండడంతో ప్లాంట్‌కు విద్యుత్ బిల్లు సైతం అధికారులే చెల్లించాల్సి వస్తోంది. అదే విధంగా కార్పొరేటర్ ఇంట్లోకి ప్రవేశ ద్వారం కూడా పాఠశాల ప్రహరీ ద్వారా గేటులోనుంచి ఏర్పాటు చేయడం పట్ల కూడా ఆ ప్రాంత వాసులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. అయితే వాటర్ ప్లాంట్ జీవీఎంసీ ఆధ్వర్యంలోనే నడుస్తున్నా, తన తండ్రి జ్ఞాపకార్థం రూ.5లక్షలు సాయం చేశానని, అధికారులకు ఈ విషయం తెలుసునని కార్పొరేటర్ చెప్పుకొస్తున్నారు. సిబ్బంది జీతాలు, నిర్వాహణ కోసమే యూజర్ చార్జీలు తీసుకుని నీళ్లిస్తున్నామంటున్నారు. స్కూల్ బిల్డింగ్ స్థలాన్ని ఆక్రమించానని చెబుతుండడం అవాస్తవమన్నారు. కేవలం రాజకీయ, కక్ష సాధింపు కోసం స్థానికులు పలు రకాలుగా ఆరోపస్తున్నారన్నారు.

# బిగ్ స్క్రీన్‌పై ప్రపంచ కప్ లైవ్

(మొదటి పేజీ తరువాయి)

తీసుకుంటామన్నారు. టి-20 క్రికెట్ మ్యాచ్ సాయంత్రం ఏడు గంటలకు ప్రారంభమవుతుంది కాబట్టి, రెండు గంటల ముందుగానే స్టేడియంలోకి అనుమతిస్తామని తెలిపారు. టికెట్లు లేకుండా, మద్యం సేవించి వచ్చిన వారిని స్టేడియంలోకి అనుమతించమని ఆయన స్పష్టం చేశారు. జీవితం ఎంతో విలువైనదని, ఇష్టానుసారంగా వాహనాలను నడిపి ప్రాణాలను బలి తీసుకోవద్దని ఆయన సూచించారు.

**బీచ్ రోడ్డులో ట్రాఫిక్ సూచనలు....**

ఈనెల 19న ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న క్రికెట్ వరల్డ్ కప్ -2023 ఫైనల్ మ్యాచ్ (ఇండియా వర్సెస్ ఆస్ట్రేలియా)ను క్రికెట్ అభిమానులు వీక్షించడానికి వీలుగా ఆంధ్రప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్, ఆర్కే బీచ్ లో క్రికెట్ ఫైనల్ మ్యాచ్ లైవ్ ను మూడు స్క్రీన్ల ద్వారా ప్రదర్శించనున్నారని ట్రాఫిక్ ఏడీసీపీ జీ శ్రీనివాసరావు తెలిపారు. ఈ మ్యాచ్ ను వీక్షించడానికి నగర ప్రజలు, చుట్టుప్రక్కల ప్రాంతాల వారు, క్రికెట్ అభిమానులు అత్యధిక సంఖ్యలో హాజరుకానున్న రీత్యా వాహనదారులకు ట్రాఫిక్ సూచనలు ప్రవేశపెట్టామని తెలిపారు. పార్క్ హెరిటేల్ జంక్షన్ నుండి నోవోటేల్ జంక్షన్‌వరకు బీచ్ రోడ్డు గుండా ఎటువంటి వాహనములను అనుమ తించబడవని స్పష్టం చేశారు. క్రికెట్ మ్యాచ్ వీక్షించడానికి ఎం.వి.పి. కాలనీ, అప్పుఘర్, చిన్న వాల్తేరు మీదుగా వచ్చే వాహనదారులు ????? ఎం.జీ.ఎం. గ్రౌండ్లో తమ వాహనాలను పార్క్ చేసుకోవాల్సిందిగా సూచించారు. సిరిపురం సి.ఆర్. రెడ్డి మీదుగా ఆర్కే బీచ్ కి వెళ్లే వాహనదారులు ఏ.యు ఇంగ్లీష్ మీడియం స్కూల్ జంక్షన్ నుండి వెళ్లి ఏ.యు ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో తమ వాహనాలను పార్క్ చేసుకోవాల్సిందిగా తెలియ తెలియజేశారు. సి.ఆర్. రెడ్డి, ఆల్ ఇండియా రేడియో జంక్షన్ మీదుగా ఆర్కే బీచ్ కి వెళ్లే వాహనదారులు తమ వాహనాలను ఏ.పీ.ఐ.ఐ.సి గ్రౌండ్లో పార్క్ చేసుకొని ఆర్కే బీచ్ కి చేరుకోవాలని తెలిపారు. పంది మెట్ట జంక్షన్ మీదుగా ఆర్కే బీచ్ చేరుకోదలిచినవారు తమ వాహనాలను ఎ.ఎం.సి వద్ద నిర్దేశించబడిన పార్కింగ్ స్థలాల వద్ద పార్క్ చేసుకొని ఆర్కే బీచ్ చేరుకోవాలని సూచించారు. తప్పనిసరి పరిస్థితుల్లో ఆర్కే బీచ్ గుండా ప్రయాణించదలచిన వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ప్రయాణించి ఎటువంటి అసౌకర్యానికి గురికాకుండా గమ్యస్థానాలను చేరుకొని సిటీ ట్రాఫిక్ పోలీస్ కి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఏసీపీలు శివరామిరెడ్డి, మూర్తి, విశాఖపట్నం క్రికెట్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ జీకేఎం రాజు పాల్గొన్నారు.

# కరువు మండలాలపై సీఎం దృష్టికి తీసుకువెళ్తా!

(మొదటి పేజీ తరువాయి)

కంటే తక్కువ వర్షపాతం నమోదైనందున అనకాపల్లి జిల్లాలోని ఏడు మండలాలను కరువు మండలాలుగా గుర్తించి, ప్రభుత్వానికి ప్రతిపాదించడం జరిగిందన్నారు. అయితే అక్టోబర్ నాటికి అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం జిల్లాల్లో కూడా వర్షపాతం తక్కువగా నమోదుకావడంతో పంటలు దెబ్బతిన్నాయని, కావున ఈ రెండు జిల్లాల్లో కూడా కరువు మండలాలను ప్రకటించాలని సభ్యులు తెలిపారన్నారు. సభ్యుల తీర్మానంతో తమకు ప్రతిపాదిస్తే వాటిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తామని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. తదుపరి మిగిలిన శాఖలను సమీక్షించారు. జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ జె.సుభద్ర వైద్య ఆరోగ్య శాఖను సమీక్షిస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవం చేసుకునే గర్భిణీలకు ప్రభుత్వం అందించే రూ.6వేల ఆర్థిక సహాయాన్ని భర్తలకే అందిస్తామని చెప్పడంతో, వలస కూలీల వలన బాలింతలు నష్టపోతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, దీనిపై దృష్టి సారించాలని వైద్యాధికారులను కోరారు. అలాగే గిరిజన ప్రాంతాల్లోని పి.హెచ్.సిల్లో రోస్టర్ పద్ధతిలో ఉద్యోగం నియామకాలపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తున్నట్లు చెప్పారు. గిరిజన ప్రాంతాల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని, ఇందుకు ప్రజాప్రతినిధులు కూడా సహకరించాలని కోరారు. నాణ్యమైన విత్తనాలు లేక రైతులు నష్ట పోతున్నట్లు సభ్యులు లేవనేత్తిన అంశంపై మాట్లాడుతూ వీటిపై వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే రెడ్ రాజ్మా కంటే వైట్ రాజ్మాకు గిరాకీ ఉన్నందున, వాటిపై కూడా దృష్టి సారించాలన్నారు. ప్రజా ప్రతినిధులు కోరిన అంశాలపై అధికారులు తక్షణమే స్పందించాలని, లేకుంటే చర్యలు తప్పవన్నారు. అనంతరం పౌర సరఫరాలు, డి.ఆర్.డి.ఏ.,మైన్స్,ఐసిడిఎస్, ఏ.పి.ఇ.పి.డి.సి.ఎల్., ఫారెస్ట్, ఆర్ అండ్ బి తదితర శాఖలను సమీక్షించారు.ప్రజాప్రతినిధుల ఫోన్లకు జిల్లా అధికారులు స్పందించడం లేదని కొందరు జెడ్.పి.టి.సిలు లేవనేత్తిన అంశంపై జిల్లా కలెక్టర్ డా. ఏ.మల్లిఖార్జున మాట్లాడుతూ ఇకపై ప్రజాప్రతినిధులు కోరిన అంశాలకు సరైన సమాధానం అందించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. పంచ గ్రామాల మరమ్మతుల కోసం గురువారం నుండి దరఖాస్తు లను స్వీకరించి, పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లా పరిషత్ ముఖ్యకార్యనిర్వాహణాధికారి ఎం. పోలినాయుడు మాట్లాడుతూ సర్వ సభ్య సమావేశాలను రెండు దఫాలుగా నిర్వహించాలని సభ్యులు కోరారని, మెజారిటీ సభ్యుల తీర్మానం మేరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. గదబూరు పాఠశాల పూర్తి శిధిలావస్థకు చేరుకుందని, దీనిపై విద్యా శాఖాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఇప్పటివరకు పూర్తయిన పనులకు చెల్లించాల్సిన బకాయిలన్ని దాదాపు చెల్లించడం జరిగిందని, మిగిలిన వాటికి త్వరలో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవడం జరిగిందని వివరించారు. ఈ సమావేశంలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి సుబాష్ పఠాన్ శెట్టి , పాడేరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఎస్.గిరిబాబు, జెడ్.పి.టి.సిలు, ఎంపిపిలు, జిల్లా అధికారులు తదితరులు హాజరయ్యారు.

# బీఆర్‌టీఎస్ రోడ్డు విస్తరణలో ఉద్రిక్తత

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు కూల్చివేతలు పాల్పడుతున్నారని వైసీపీ నేత వరంబాబు ఆరోపించారు. నష్ట పరిహారం, టిడిఆర్ లు కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాలకు అతీతంగా న్యాయ పోరాటం చేస్తున్నామన్నారు.

# కొనసాగుతున్న గ్రంధాలయ వారోత్సవాలు



**గొలుగొండ, నవ ంబర్ 18, మేజర్ న్యూస్:** 56వ జాతీయ గ్రంథాలయ వారో త్సవాల్లో భాగంగా గొల ుగొండ శాఖా గ్రం ధాలయం లో శనివా రం గ్రంథాలయా ధికారి రాజుబాబు ఆధ్వర్యంలో గ్రంథాలయ ప్రముఖులైన ఎస్సా ర్ రంగనాథన్, అయ్యంకి వెంకటరమణ, గాడి చర్ల హరిసర్వోత్తమరావు వంటి ప్రముఖులకు నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో 15 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గన్నారు. అనంతరం మత్తు పదార్థాలు యవతపై ఎటువంటి ప్రభావం చూపిస్తాయనే అంశంపై డిబేట్ కాంపిటీషన్ నిర్వహించారు.

# ఉత్తరాంధ్రకు స్వాతంత్ర్యం

(మొదటి పేజీ తరువాయి)

పిలుపునిచ్చారు. జగన్ సీఎం అయ్యాక ఉత్తరాంధ్రకు స్వాతంత్రం వచ్చిందన్నారు.బాబుకు బానిసలుగా ఉందామా.. జగన్ తో కలసి దమ్ముతో రొమ్ము విరుచుకుని ముందుకు సాగుదామా..అన్నారు.

బీసీలంతా ఆలోచించాలి: ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్

మాజీ మంత్రి, ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ మంత్రివర్గ కూర్పు, రాజ్యసభ సభ్యత్వాలు, కార్పొరేషన్ల ఏర్పాటులో బడుగు, బలహీన వర్గాలకు ప్రాధాన్యతను జగన్ ఇచ్చారని,. శాసన మండలిలో కూడా బీసీలకే అగ్రతాంబూలం ఇచ్చారని వివరించారు.. 2024 ఎన్నికల్లో జగన్ ఒక్కరే ఒక పక్క వస్తే, చంద్రబాబు, పవన్ మరోవైపు మాయ మాటలతో వస్తున్నారని, ప్రజలు ఈ అంశాన్ని ఆలోచించాలన్నారు. 75 ఏళ్ల తర్వాత బీసీలకు రాజ్యాధికారం కల్పించిన జగన్ మోహన్ రెడ్డి కావాలా, మళ్లీ 70 ఏళ్ల వెనక్కి వెళ్లేలా చంద్రబాబును తెస్తారో ప్రజలు ఆలోచన చేసుకోవాలని పిలుపునిచ్చారు. జగన్ ను సీఎంగా కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. నెల్లూరు జిల్లాల్లో నాకు మంత్రి పదవి ఇస్తే గొర్రెలు కాచుకునే వారికి ఇచ్చారని హేళన చేసారని, కానీ జగన్ సాహసోపేతంగా నిర్ణయం తీసుకుని యాదవులకు ప్రాధాన్యతను ఇచ్చారన్నారు. శ్రీకృష్ణుడు, ఏసు ప్రభువు కూడా గోడ్లు కాచుకునేవారిని, తర్వాత ప్రజలు ఆరాధ్య దైవంగా మారారని గుర్తు చేసారు.

టీడీపీది బ్రాందీ పరిపాలన, మాది గాంధీ పరిపాలన: కరణం ధర్మశ్రీ

ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ, ఉత్తరాంధ్రకు అన్యాయం చేసే వారిని విశాఖ తూర్పు నియోజకవర్గంలో మళ్లీ ఎన్నుకుంటే ఉపాధి కోసం వలస పోవాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. విశాఖలోని ముడసర్లోవ, మేఘాద్రి గెడ్డ, రైవాడ రిజర్వాయిర్ ల నుంచి ప్రజలకు తాగు, సాగు నీరు అందించకుండా మద్యం డిస్టలరీస్ నీరు కేటాయింపులు చేసేందుకు టీడీపీ హయాంలో ప్రయత్నించారన్నారు. ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ, సీఎం జగన్మోహన్ రెడ్డి ఆశలు, ఆశయాలు సాధనకు బీసీలంతా ఏకమై మళ్లీ వైసీపీ ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు

# బాలలు.. భావి భారతావనికి ప్రతిబింబాలు!

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధి చెందుతుంటే మరో పక్క ఇలాంటి వివక్ష కొనసాగితే లింగ నిష్పత్తిలో వ్యత్యాసం ఉంటుందని,తద్వారా ఆడపిల్లలు లేని సమాజం చూడాల్సి వస్తుందని సభాపతి ఆవేదన వ్యక్తం చేశారు.అడ మగ ఎవరైనా సమాన అవకాశాలు కల్పిస్తే బాలురతో పాటు బాలికలు రాణిస్తారని అన్నారు.స్వచ్ఛంద సంస్థలు కూడా బాల్య వివాహాల నిర్మూలన,అక్రమ దత్తత నివారణ,బాలల అక్రమ రవాణా అరికట్టుటలో క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు.బాలల సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలని స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను,బాలల సంరక్షణ కేంద్రాల ప్రతినిధులకు పిలుపునిచ్చారు.బాలల రక్షణను సామాజిక బాధ్యతగా భావించి పనిచేయాలని కోరారు.వదిలి వేయబడిన పిల్లల రక్షణ సంరక్షణ కోసం స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావటం అభినందనీయమని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలలో బాలల హక్కుల గురించి విస్తృత ప్రచారం చేయాలని కోరారు.చైల్డ్ లైన్ పాత్రను,1098 ప్రాముఖ్యతను వివరించాలని సూచించారు.గ్రామ, మండల,పట్టణ స్థాయి బాలల పరిరక్షణ కమిటీలు సమర్థవంతంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు నర్తు రామారావు, పాకలపాటి రఘువర్మ అంబేద్కర్ యూనివర్సిటీ వి సీ నిమ్మల వెంకట్రావు జిల్లా వినియోగదారుల కమిషన్ ప్రెసిడెంట్ రఘుపాత్రుని చిరంజీవి,అంతర్జాతీయ మానవహక్కుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పప్పల రామ్మోహన్ రావు, రామ్ కీ ఫౌండేషన్ రీజినల్ హెడ్ కనుమెట్ట శ్రీకాంత్,డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ యునివర్సిటీ పాలక మండలి సభ్యురాలు పేడాడ రమణ కుమారి,విజయనగరం జే ఎన్టియు పాలక మండలి సభ్యులు దుప్పల వెంకట రావు,డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ మెట్ట మల్లేశ్వర రావు,జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారి బొడ్డేపల్లి మీనాక్షి,జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షురాలు శ్రీలక్ష్మి,లైఫ్ మెడికల్ మేనేజింగ్ డైరెక్టర్ సనపల చంద్ర శేఖర్,చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ ఉత్తరాంధ్ర ప్రతినిధులు కొత్తకోట శ్రీనివాస్,కే.ఎల్లయ్య,బి.లవ కుశ,అచ్చిరెడ్డి, మొదలవలస వాసు, చింతాడ అప్పారావు,రాజేష్,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ పరిస్థితులు తెలుసుకోవడానికే కుల గణన

(మొదటి పేజీ తరువాయి)

ఇంటికీ వెళ్లి ఖచ్చితమైన వివరాలను సేకరించాలని సూచించారు. అలాగే సంచార జాతులపై దృష్టిపెట్టి, వారి వివరాలను కూడా పూర్తి గా సేకరించాలన్నారు. చదువు ద్వారా అభ్యున్నతిని సాధించవచ్చని, దీనిపై కుల సంఘాలు దృష్టి పెట్టాలని కోరారు. ఈ సదస్సులో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డిఆర్ఓ ఎస్డి అనిత, జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి పి.బాలాజీ, జిల్లా బిసి సంక్షేమాధికారి సందీప్, జెడ్‌పి సిఇఓ కె.రాజ్‌కుమార్, గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ నిర్మలాదేవి, సంక్షేమ శాఖల అధికారులు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్లు, కుల సంఘాల నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

చారిత్రాత్మక నిర్ణయం

రాష్ట్రంలో కుల గణన చేపట్టాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి నిర్ణయించడం చారిత్రాత్మక నిర్ణయమని, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ ఛైర్మన్ నెక్కల నాయుడుబాబు, రాష్ట్ర శిష్టకరణ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ కె.అనూషా పట్నాయక్ తదితరులు కొనియాడారు. ఇప్పటికే వివిధ వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి, ఈ సర్వే ద్వారా ఆయా వర్గాలకు మరింత ప్రయోజనాన్ని చేకూర్చనున్నారని చెప్పారు. వివిధ అణగారిన వర్గాలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక ప్రయోజనాలను చేకూర్చేందుకు ఈ సర్వే దోహదం చేస్తుందని అన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రతీ ఒక్కరూ కుల గణనకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సదస్సులో పలువురు ఛైర్మన్లు, డైరెక్టర్లు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ, కుల గణనపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. కుల గణనపై ఈ సదస్సులో తమ అభిప్రాయాన్ని వెల్లడించిన వారిలో రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ రైతు భాస్కరరావు, యాత కార్పొరేషన్ నుంచి పిల్లి సుజాత, సొండి కుల సంఘం నుంచి వి.రాజారావు, వివిధ దళిత సంఘాల నాయకులు బసవ సూర్యనారాయణ, బుంగ భానుమూర్తి, సోము మురళీమోహన్, బండారు దుర్గారావు, బి.శంకరరావు, పైడరాజు, గంటాన అప్పారావు, వై.ఆనందరావు, సోములు, అల్లాడ సురేష్, డాక్టర్ పాండ్రంకి వెంకటరమణ, క్రిష్టియన్స్ అసోసియేషన్ తరపున ప్రేమానందం, ఛాత శ్రీ వైష్ణవులు తరపున డి.వామనాచార్యులు, బిసి కుల సంఘాల తరపున ముద్దాడ మధు, గొర్లె సూరిబాబు, సిహెచ్.ఆదినారాయణ, రజక సంఘం నుంచి ఇ.విజయలక్ష్మి, మైనారిటి సంఘాల నాయకులు ఎంఎస్ఎస్ భాషా, షేక్ సలీం, మహ్మద్ మునీరుద్దీన్, అయ్యరకల తరుపున లంకా రామన్నపాత్రుడు, ఆదివాసీ గిరిజన సంఘాల నాయకుడు తుమ్మి అప్పలరాజుదొర, నాయీ బ్రాహ్మణుల తరపున ఆర్.రామారావు, పద్మశాలి కుల సంఘం నుంచి లలితారాణి, నాగవంశీకుల తరపున మద్దెల వాసు, వాల్మీకి, బోయ కుల సంఘం నుంచి పువ్వల వెంకటరావు, విశ్వబ్రాహ్మణుల సంఘం నుంచి కిల్లంపల్లి ఆచారి, మత్స్యకార కార్పొరేషన్ నుంచి నర్సింహులు, యాత కార్పొరేషన్ తరపున నూకరాజు తదితరులు మాట్లాడుతూ తమ అభిప్రాయాలను వెల్లడించారు.

## వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ వీక్షించేందుకు

# తెర ఏర్పాటు చేస్తున్న కె కె రాజు



**అక్కయ్యపాలెం, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** ఆదివారం భారత్ ఆస్ట్రేలియా మధ్య జరుగనున్న వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ మధ్యాహ్నం 2 గంటల నుండి వీక్షించేందుకు విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు గారు నియోజకవర్గ పరిధిలో గల కైలాసపురం డి ఎల్ బి గ్రౌండ్ లో డిజిటల్ తెర ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. కావున అందురూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గాజువాక జోన్ అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం

(మొదటి పేజీ తరువాయి)

స్పందిస్తూ, గాజువాకలో అభివృద్ధి పనులను చేపట్టాలని, పెండింగ్లో ఉన్న పలు పనులను పరిష్కరించాలని, అవసరమగు చోట మౌలిక సదుపాయాలు కల్పించాలని గాజువాక శాసన సభ్యులు తనకు పలుమార్లు కలసి సమస్యలను పరిష్కరించమని కోరడం జరిగినదని కార్పొరేటర్లకు కమీషనర్ తెలుపుతూ.., కార్పొరేటర్లు వారి వారి వార్డులలో గుర్తించిన సమస్యలను తెలుపమని కార్పొరేటర్లను కమీషనర్ కోరారు.

అనంతరం కార్పొరేటర్ లు తిప్పల వంశి రెడ్డి, దల్లి గోవింద రాజు, ఇమ్రాన్ మొహమ్మద్, పళ్ళ శ్రీనివాస రావు, గుడివాడ సాయి అనుష, కాకి గోవింద రెడ్డి, వురుకుటి రామచంద్ర రావు, అప్పరి జోసెఫ్ స్టాలిన్, భూపతిరాజు సుజాత, పులి లక్ష్మి భాయి, గందం శ్రీనివాస్, బట్టు సూర్య కుమారి, బొడ్డు గంగ రావు, రౌతు శ్రీనివాస్, లీల కోటేశ్వర రావు, బోడ జగన్నాథం, మొల్లి ముత్యాలు, మాట్లాడుతూ నేషనల్ హైవే సర్వీస్ రోడ్లునందు, హైవే అనుకొని వున్న రోడ్ల పై రవాణా సౌకర్యానికి అంతరాయానికి గురవుతున్న ఆక్రమణలను తొలగించాలని, పలు చోట్ల కొండవాలు ప్రాంతాలు ఉన్నందున మంచి నీటి సరఫరా, విద్యుత్ సరఫరా, ఓపెన్ జిమ్ లు, పలు చోట్ల త్రవ్విన రోడ్లను పూడ్చి కొత్త రోడ్లు వెయ్యాలని, స్మశాన వాటికలు నిర్మించాలని, ఉన్న స్మశాన వాటికలలో మౌలిక సదుపాయాలను, ఎలక్ట్రికల్ క్రిమినేషన్ మెషిన్ ఏర్పాటు చెయ్యాలని, కణితి రోడ్ల విస్తరణలో డ్రైన్లు వేసి రోడ్లు మరమత్తు చేయాలని, పలు చోట్ల కాల్వేర్ట్ ల క్రింద మంచి నీటి పైప్ లైన్ లను మార్చి వేసి మంచి నీటి సరఫరాను కలుషితం లేకుండా చూడాలని, 73, 74, 76, 77 వార్డ్ లలో ప్రధాన గెడ్డలు సమస్యలు పరిష్కరించాలని, నడుపూరు రోడ్ పూర్తి చేయాలని జగ్గు జంక్షన్ నుంచి గంగవరం రోడ్ వరకు లైట్ లు వేయాలని, ఏరాడ బీచ్, అప్పికొండ బీచ్‌అభివృద్ధి చేసి ఆ రహదారిలో ఎలక్ట్రికల్ పోల్స్ వేసి వీది దీపాలను అమర్చాలని, గంట్యాడ నుండి గంగ వరం వరకు రోడ్ బాగు చేసి విద్యుత్ లైన్ ను వేయాలని, గాజువాక నుండి 65 వ వార్డ్ వరకు కాలువను బాగు చేయాలని, పలు చోట్ల ఉన్న ఖాళీ స్థలాలలో కళ్యాణ మండపాలు, ఇండోర్, ఔట్డోర్ స్టేడియంలు నిర్మించాలని, ఆదర్శ గ్రౌండ్ ను అభివృద్ధి చేయాలని, నరవలో హైవే రోడ్లో కోనేరు ను అభివృద్ధి చేసి త్రాగు నీరుకి ఉపయోగపడేలా చూడాలని, విలీన గ్రామాలలో వేలకొలది వున్నా గృహాలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తూ రహదారులను విస్తరించాలని, ప్రధానంగా బాలచెరువు రోడ్లో, గాజువాకలో పార్కింగ్ సమస్య ఎక్కువగా ఉన్నందున ఆక్రమణలను తొలగించాలని, గాజువాక ప్రాంతంలో పరవాడ, అగనంపూడి, లంకెలపాలెం లో పరిశ్రమలు ఎక్కువగా ఉన్నందున రోడ్లపై భారీ వాహనాలు రవాణా వలన పోల్యుషన్ ఎక్కువ అవుతుందని, 77వ వార్డ్ లో 32 గ్రామాలు ఉన్నందున మెయిన్ రోడ్ బాగుచేయలని, మంచి నీటి సరఫరా లేక ఇబ్బందులకు గురవుతున్నారని వంద వీధి కొళాయి లు వేయాలని, అక్కిరెడ్డిపాలెం లో 500 గజాల ఖాళీ స్థలంలో పార్క్ ను అభివృద్ధి చేయాలని, గాజువాక లో అన్ని వార్డ్ లలో రోజు మంచి నీటి సరఫరా చేయాలని, పైప్ లైన్ లీక్ లు లేకుండా చూడాలని, 86 వ వార్డ్ లో అపార్ట్మెంట్లు ఎక్కువగా ఉన్నందున ఇన్ఫ్రాస్ట్రక్చర్ కావాలని, ఖాళీ ప్రదేశాలలో రైతు బజార్లు, డిజిటల్ లైబ్రరీ లు ఏర్పాటు చేయాలని, ఆటో నగర్ వద్ద రైల్వే ట్రాక్ కు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని, తుంగ్లాం లో ఉన్న 2 ఎకరాల స్థలంలో, నాతయ్యపాలెంలో కన్వెన్షన్ సెంటర్లు నిర్మించాలని, నాతయ్యపాలెం చెరువును అనుకోని వున్న స్థలాన్ని అభివృద్ధి చెయాలని, ముస్లింలకు, హిందువులకు, క్రిష్టియన్ లకు స్మశాన వాటికలు ఏర్పాటు చెయ్యాలని, రాజీవ్ మార్గ్ మసీద్ రోడ్ దగ్గర ట్రాఫిక్ అంతరాయం ఎక్కువగా కలుగుతున్నందున అక్కడ వున్నా మార్కెట్ ను మార్చులన్నారు. బ్రిడ్జి పోర్ట్ నుండి వికాస్ నగర్ రోడ్ లో ఇండోర్ స్టేడియం అభివృద్ధి చేయాలనీ, గాజువాక నుండి పేద గంట్యాడ రోడ్ ను అభివృద్ధి చేయాలని, శ్రీనగర్ లో 2000 గజాలలో ఆక్రమణలకు గురవుతున్న ఫ్యాబ్రికేషన్ షాప్ ను తొలగించాలన్నారు. వంటిల్లు నుండి జగ్గుజంక్షన్ వరకు నిర్మాణంలో వున్న పనులు పూర్తి చేయాలన్నారు. %చీం%5 పంతులుగారిమేడ నుండి చేట్టివని పాలెం వరకు సర్వీస్ రోడ్ వేయాలని, గాజువాక జంక్షన్ లో వద్ద ప్రజల రాకపోకలకు వీలుగా ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలన్నారు. కూర్మన్నపాలెం టోల్ గేటు సమస్యను పరిష్కరించాలని, ఇలా పలు సమస్యలను పరిష్కరించి గాజువాక లో ఉన్న వార్డ్ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తూ నిత్యం మంచి నీటి సరఫరా చేస్తూ, వీధి లైట్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ, గాజువాక జోనల్ అధికారులు కార్పొరేటర్లకు అందుబాటులో ఉంటూ సహకరించాలని శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి గారికి, కమీషనర్ గారికి కార్పొరేటర్లకు విన్నవించారు.అనంతరం కమీషనర్ స్పందిస్తూ ప్రజలకు, ట్రాఫిక్ నకు అంతరాయం లేకుండా షీలానగర్ నుండి అనకాపల్లి వరకు సర్వీస్ రోడ్ లో అక్రమణ లను తొలగించాలని, పాట్చ్ వర్క్ లను గురించి పూర్తి చేయాలని చీఫ్ ఇంజనీర్ పి.రవి కృష్ణ రాజు ను, సూపరింటెండింగ్ ఇంజనీర్ గోవిందరావును, ఎసిపి శ్రీలక్ష్మిని కమీషనర్ ఆదేశించారు. రాజీవ్ స్టేడియం అభివృద్ధికి ఎస్టిమేట్ వేయించి మొదలు పెడతామని, కార్పొరేటర్లు ఇప్పుడు తెలిపిన సమస్యల పై గాజువాకలో అన్ని వార్డ్ లలో పర్యటిస్తానని, అధికారులతో సమావేశమై గాజువాక అభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిచ్చి పనులను పూర్తి చేసి సమస్యలను పరిష్కారిస్తామని, ప్రజలకు అంతరాయం, అసౌకర్యం కలుగ కుండా, పలు రోడ్ లను అభివృద్ధి చేసి, నిత్యం మంచి నీటి సరఫారాను అందిస్తానని కమీషనర్ శాసన సభ్యులకు, కార్పొరేటర్ల కు తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో చీఫ్ ఇంజనీర్ పి.రవికృష్ణ రాజు, 6వ జోనల్ కమీషనర్ సింహాచలం, చీఫ్ మెడికల్ ఆఫీసర్ అఫ్ హెల్త్ డా.నరేష్ కుమార్, డిప్యూటీ డైరెక్టర్ అఫ్ హార్టికల్చర్ దామోదర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దిలీప్, పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# క్రికెట్ మ్యాచ్ ప్రత్యక్ష ప్రసారం

- ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో భారీ ఎల్ఈడి స్క్రీన్
- జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఎం.ఎల్.ఎన్. రాజు



**విజయనగరం బ్యూరో, నవంబరు 18, మేజర్‌న్యూస్:** భారత్, ఆస్ట్రేలియా జట్ల మధ్య జరిగే ప్రపంచకప్ క్రికెట్ ఫైనల్ మ్యాచ్ ప్రత్యక్ష ప్రసారానికి విజయనగరం జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఏర్పాట్లు చేసింది. ఐస్ ఫ్యాక్టరీ జంక్షన్ సమీపంలోని ఎగ్జిబిషన్ మైదానంలో క్రికెట్ మ్యాచ్ ప్రత్యక్ష ప్రసారానికి భారీ ఎల్ఇడి స్క్రీన్ ఏర్పాటు చేశారు. ఏర్పాట్లను జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఎమ్ ఎల్ ఎన్ రాజు శనివారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం జరిగే ప్రపంచ కప్ ఫైనల్ పోటీల సందర్భంగా జిల్లా కేంద్రంలోని ధర్మపురి రోడ్డు, ఐస్ ఫ్యాక్టరీ జంక్షన్ సమీపంలో ఉన్న మైదానంలో భారీ ఎల్ఈడి స్క్రీన్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. క్రికెట్ మ్యాచ్ వీక్షణకు ఎటువంటి ప్రవేశ రుసుము లేదని ఆయన తెలిపారు. భారీ ఎల్ఈడి స్క్రీన్ తో పాటు డీజే సౌండ్, లైటింగ్, ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయనగరం జిల్లా క్రికెట్ అసోసియేషన్ సెలెక్టర్ వర్మ కోచ్ సురేందర్, రమేష్ చంద్రశేఖర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం ద్వారా లబ్ది

**మునగపాక, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** గ్రామీణ ఉపాధి హామీ పథకం 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గ్రామసభ సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు అధ్యక్షతన తోటాడ సచివాలయంలో శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా పనుల గుర్తింపు,ప్రణాళిక ప్రక్రియ తదితర అంశాలపై చర్చించారు.అనంతరం మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారు ఆర్థికంగా నిలద్రొక్కుకోవడానికి అవకాశం కలిగిందన్నారు.పంచాయతీ పరిధిలో అనేక పనులను చేపట్టి ఆదర్శంగా నిలిచామన్నారు.జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీటీసీ కాండ్రేగుల వెంకట లక్ష్మీ,పంచాయతీ సెక్రటరీ కాండ్రేగుల లక్ష్మీ నారాయణ,ఎన్ఆర్జీఎస్ ఏపీవో ఎరకయ్య,ఫీల్డ్ అసిస్టెంట్ కె నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లు అధ్వానం.. ప్రయాణం నరకం

- జనసేన నేత గురాన అయ్యలు



**విజయనగరం టౌన్, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** మండలంలోని పలు గ్రామాల మధ్య ఉన్న అంతర్గత రహదారులు అధ్వానంగా తయారయ్యాయని జనసేన నేత గురాన అయ్యలు ఆరోపించారు. రహదారుల దుస్థితిపై డిజిటల్ క్యాంపెయిన్ లో భాగంగా సుంకరిపేట, దుప్పాడ చిల్లపేట రోడ్ల దుస్థితిని పరిశీలించారు. గుంతల ఆంధ్రప్రదేశ్‌కి దారేది పేరుతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా అయ్యలు మాట్లాడుతూ ప్రజలు గోతులు పడ్డ రోడ్ల వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే రోడ్లకు మరమ్మతులు చేయించి అవసరమైన చోట కొత్త రోడ్ల నిర్మాణం చేపట్టవలసిందిగా కోరుతున్నామన్నారు. పాడపోతున్న రోడ్లపై మరమ్మత్తులు చేయరా అంటూ పాలకులు,అధికారుల వైఖరిని తప్పుపట్టారు. ప్రమాదాలు జరిగితే కానీ స్పందించరా అంటూ ప్రశ్నించారు. వైకాపా పాలకులు కళ్ళకు గంతలు కట్టుకున్నారని, వాళ్లకు రోడ్లపై పడిన గుంతలు కనిపించడం లేదని విమర్శించారు. వైసీపీ పాలకుల కళ్లు తెరిపించేందుకే 'గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది' అంటూ నిరసన వ్యక్తం చేస్తున్నామన్నారు. జిల్లా లో పేరుకుపోయిన సమస్యలపై టీడీపీ-జనసేన కలిసి ఉమ్మడి పోరాటం చేస్తూనే ఉంటామని ప్రకటించారు. ప్రజావంచక ప్రభుత్వాన్ని సాగనంపుతామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు కాటం అశ్విని,పితాల లక్ష్మీ, దుప్పాడ జ్యోతి, టి.రామకృష్ణ, ఏంటి రాజేష్, ఎల్ .రవితేజ, అడబాల వేంకటేష్ ,దుప్పాడ నరేష్ , ఎమ్ .పవన్ కుమార్ ,అభిలాష్, పృథ్వీ భార్గవ్, కె.సాయి, కంది సురేష్ కుమార్, మధు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష కార్యక్రమంలో కళ్ళజోడి పంపిణీ



**వజ్ర కొత్తూరు, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** గరుడ భద్ర సచివాలయంలో తే11-10-2 023దీ న జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం కంటి డాక్టర్ గారు చెక్ అప్ చేసి కొద్దిమందికి మందులు పంపిణీ,మరికొంతమందికి కళ్లద్దాలు అవసరమని చెప్పి,అవి త్వరలో పంపిణీ చేస్తామని చెప్పటం జరిగింది.ఆ విషయమై ఈరోజు గరుడ భద్ర పంచాయతీ పరిధిలో 38 మందికి కళ్లద్దాలు పంచాయతీ సర్పంచ్ శ్రీమతి గూడ గిరిజ ఈశ్వరరావు చేతుల మీదుగా సచివాలయం దగ్గర పంపిణీ చేయటం జరిగింది.అనంతరం సర్పంచ్ గారు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేసే ప్రభుత్వం అని దానికి అనుగుణంగానే ఈరోజు ఈ కళ్లద్దాలు పంపిణీ అని,ప్రతీ పేద వాడికీ విద్య, వైద్యము సక్రమముగా అందించటమే జగనన్న ధ్యేయమని అందుకే మనమంతా మళ్లీ జగన్ మోహన్ రెడ్డి గారిని ముఖ్యమంత్రిగా,ఇక్కడ డాక్టర్ అప్పలరాజు గారిని శాసనసభ్యునిగా గెలిపించుకోవాలని,అందుకు ప్రతీ ఒక్కరూ తప్పక మీ సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వై.ఆనందరావు,జి.ధనరాజ్,జి.జానకి రావు,టి.కృష్ణ మూర్తి,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వై.మహిజా,పంచాయతీ కార్యదర్శి బి.మోహనరావు, ఏ.ఎన్.ఎం. ఎస్.భారతి,ఆశా కార్యకర్త ఇ.చామంతి,మహిళలు పాల్గొన్నారు.

# తెలుగుదేశం జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిరసన



**విజయనగరం టౌన్, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో అధ్వాన్నంగా ఉన్న రహదారుల దుస్థితిపై రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు శనివారం విజయనగరం కంటోన్మెంట్ లో సెయింట్ జోసెఫ్ స్కూల్ కు వెళ్లే "గుంతలు పడ్డ రహదారిపై" తెలుగుదేశం-జనసేన పార్టీల సంయుక్త ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు ప్రసాదుల వర ప్రసాద్, అల్టి బంగారుబాబు, మాజీ కౌన్సిలర్లు ముద్దాడ చంద్ర శేఖర్, కొండ్రు శ్రీనివాసరావు, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యసిశ్విని, బొబ్బాది చంద్రు నాయుడు, లోకల్ బాయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలి..

## జెవివి జాతీయ విద్యా విభాగం కన్వీనర్ ఏవి రాజశేఖర్




**విజయనగరం టౌన్, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** భవిష్యత్తులో ఉత్తమ ఫలితాలు సాధించాలంటే ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలని జనవిజ్ఞాన వేదిక జాతీయ విద్యా విభాగం కన్వీనర్ డాక్టర్ ఏవి రాజశేఖర్ తెలిపారు. జిల్లా గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం గురజాడ స్మారక జిల్లా కేంద్ర గ్రంథాలయంలో విద్యార్థులు చదవడంలో మెలకువలు అన్న అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే మార్కులు ఒక్కటే కొలమానం కాదని, ప్రతిభ ముఖ్యమని పేర్కొన్నారు. ఈ పోటీ ప్రపంచంలో విజయం సాధించాలంటే విజయం సాధించాలంటే మొక్కవోని ధైర్యంతో,పట్టుదలతో ప్రణాళిక ప్రకారం చదివితే మంచి ఫలితాలను పొందవచ్చు అన్నారు.జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు ఎరుకొండ ఆనంద్ మాట్లాడుతూ ఓటమిని గెలుపుకి నాందిగా తీసుకొని ముందుకు నడవాలని సూచించారు. పట్టుదలతో చదివితే సాధించలేనిది అంటూ ఉండదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక పట్టణ అధ్యక్షుడు షణ్ముఖరావు, జిల్లా కమిటీ సభ్యులు గెద్ద చిరంజీవి, సీరాపు శ్రీనివాసరావు, సూర్యనారాయణ, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య



17వ సూర్య
అనకాపల్లి-అల్లూరి

## సనాతన ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిది స్వామి రఘునానంద ఆచార్య




అచ్యుతాపురం నవంబర్ 18 మేజర్ న్యూస్:భారతదేశ యొక్క సనాతన ఋషి సంస్కృతిని కాపాడాల్సిన బాధ్యత మనందరిదీ శ్రీ అష్టలక్ష్మి పీఠం శ్రీ పీతాంబరం రఘునాథ ఆచార్య స్వామి అన్నారు.శనివారం నాడు అచ్యుతాపురం మండల కేంద్రంలో సమరసత్వ సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన హిందూ సమ్మేళలో పాల్గొన్న రఘునాథచార్య స్వామి ముందుగా హాజరైన భక్తులతో అచ్యుతాపురంలో ప్రధాన రహదారులగూండా, శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం వేదికపై భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ, రామనామం యొక్క గొప్పతనం తెలియజేస్తూ, నేడు జీవన విధానంలో రామాయణం గాధ సంసార జీవితంలో ఏ విధంగా తోడ్పడుతుందో తెలియచెప్పారు. అనంతరం భజన కోలాట ప్రదర్శనలు నిర్వహించి గురువులకు సత్కారాలు చేశారు. ఈ కార్యక్రమంలో సమరసతా సేవ ఫౌండేషన్ ఉత్తరాంధ్ర ధర్మ ప్రచారక్ ఆడారి గంగాధర్, జిల్లా ఎకౌంటు ప్రముఖు కాళ్ల నూకి నాయుడు, ఎలమంచిలి ఖండ సంయోజక్ బీశెట్టి వెంకటరమణ, సర్పంచ్ కూండ్రపు వెంకు నాయుడు, ద్వారపురెడ్డి బాబ్జి, జిల్లా ధర్మ ప్రచారకు నక్కా సత్యనారాయణ,మండల కన్వీనర్ గుడివాడ రమణ, సహ కన్వీనర్లు చోడపల్లి సత్యం, ఆడారి త్రినాధ్, బంటు రాము, సబ్ డివిజన్ ధర్మ ప్రచారకు కొల్లి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద అన్నసమారాధన




అచ్యుతాపురం నవంబర్ 18 మేజర్ న్యూస్:.అచ్చుతాపురం గ్రామంలో వెలసిన యున్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు శనివారం అన్నదాతలు రాజాన నాగేశ్వరరావు భార్య వెంకటలక్ష్మి దంపతులు చే ఈరోజు అన్నదాన కార్యక్రమం దిగ్విజయంగా జరిగింది. వారికి వారి కుటుంబ సభ్యులకు శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థాన కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## నేడు మామిడిపల్లిలో వైయస్సార్ విగ్రహావిష్కరణ

దేవరాపల్లి, నవంబర్ 18 (మేజర్ న్యూస్) : మండలంలోని మామిడిపల్లి గ్రామంలో ఆదివారం దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి నూతన విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నట్లు జడ్పిటిసి కర్రీ సత్యం, వైసిపి మండల పార్టీ అధ్యక్షుడు బూరె బాబురావు, మండల యువజన విభాగం అధ్యక్షులు సూరినాయుడు తెలిపారు.ఈ కార్యక్రమం అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయం , రైతు భరోసా, వైయస్సార్ హెల్త్ క్లినిక్, నాడు నేడు కార్యక్రమంలో పూర్తి చేసుకున్న పాఠశాల భవనాలను డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, అనకాపల్లి ఎంపీ బీశెట్టి సత్యవతి ప్రారంభిస్తారన్నారు. వీరితోపాటు జడ్పీ చైర్మన్ జల్లిపల్లి సుభద్ర, ఉమ్మడి జిల్లా స్త్రీ శిశు సంక్షేమ ఈర్లే అనురాధ, వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు కిలపర్తి భాస్కరరావు, ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమాన్ని మండల వ్యాప్తంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.


## టీడీపీ నుంచి వైసీపీలో చేరిన గిరిజన కుటుంబాలు

### పార్టీ కండువా వేసిన డిప్యూటీ సీఎం బూడి



-దేవరాపల్లి, నవంబర 18,మెజరన్యూస్ : టిడిపి పార్టికి మండలంలొని వాలాబు పంచాయతీ బొర్రాచింత శివారు గ్రామానికి చెందిన 9 కుటుంబాలు టిడిపి పార్టీ తమ్ముళ్లు షాక్ ఇచ్చారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యా లనా యుడు సారథ్యంలో సంక్షేమం , అభివృద్ధి, అరోగ్య ఆంధ్రప్రదేశ్ నిర్మాత సిఎం జగన్ నాయకత్వంలో వాలాబు పంచాయతీని సమిష్టిగా అభివృద్ధి చేసుకుంటామని నూతనంగా చేరిన గిరి ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సుకూరు గణేష్, ఎరకన్న దొర, వోలం దేవరాజు, మామిడి మల్లేష్, జగదీష్, భీమరాజు, లక్ష్మణరావు, దిప్పాల పోతురాజు, దేముడు మంత్రి నాయకత్వంలో ముందుకు సాగి భవిష్యత్ కు బాటలు వేస్తున్న వైసిపి పార్టీ అడుగుజాడలలో మం త్రి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బూరె బాబురావు, జెడ్పీటీసీ కర్రీ సత్యం, యువ విభాగం అధ్యక్షులు కర్రి సూరి నాయు డు, వాలాబు వైఎస్సార్సీపీ నాయుకుడు పోడెల నానిబాబు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో విద్యార్థులకు యోగా శిక్షణ పోటీలు



పాయకరావుపేట నవంబర్ 18 మేజర్ న్యూస్:పాయకరావుపేట శాఖ గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా గ్రంథాలయ ఇంచార్జ్ అధికారి వామల శ్రీను ఆధ్వర్యంలో విద్యార్థులకు యోగ శిక్షణ పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి మండల అధ్యక్షుడు,తుని టిడిపి నియోజకవర్గ పరిశీలకులు పెదిరెడ్డి చిట్టిబాబు విచ్చేశారు.పాయకరావుపేటలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు ఈ యోగ శిక్షణ పోటీల్లో పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో వేములూరు వరప్రసాద్,వెంకటరమణ,ఎస్.సీతారామమూర్తి,ఆర్.వి రత్నం,ఉపాధ్యాయులు,గ్రంథాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## టీడీపీ, జనసేన పార్టీ నాయకులు రోడ్లు వేయాలంటూ జంక్షన్లో మోకాళ్ళ పై ఆందోళన



అచ్యుతాపురం నవంబర్ 18 మేజర్ న్యూస్:జనసేన పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు జనసేన తెలుగుదేశం పార్టీల ఉమ్మడి కార్యాచరణలో భాగంగా ఈరోజు అనకాపల్లి నుంచి అచ్యుతాపురం రోడ్డు పెద్ద పెద్ద గుంతలు పడి ఎంత అధ్వానంగా ఉన్న పట్టించుకోని ఈ అధికార పార్టీ నిర్లక్ష్య వైఖరి పై ఇరు పార్టీ నాయకులు కార్యకర్తలు జన సైనికులు వీర మహిళలు అందరూ కలిసి అచ్యుతాపురం జంక్షన్ నందు మోకాళ్లపై కూర్చొని భారీ నిరసన కార్యక్రమం తెలియజేయడం జరిగింది వెంటనే రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభించాలని లేకుంటే ఈ ఉద్యమాన్ని ఉద్రిక్తం చేస్తామని తెలిపారు స్థానిక ఎమ్మెల్యే కన్నబాబురాజు భారీ పరిశ్రమల శాఖ మంత్రి అమర్నాథ్ సుమారు 90 కంపెనీలకు పైబడి ఉన్నటువంటి ఎస్ ఈ జెడ్ రోడ్డు ఎంత దౌర్భాగ్యంగా ఉందో కనిపించడం లేదా ఎంతసేపు ఈ యొక్క కంపెనీల దగ్గరికి వెళ్లి కమీషన్లు దండుకోవడమే గాని రోడ్లు మరమ్మతులు చేయడం చేతకాదా అని ధ్వజమెత్తారు ముఖ్యమంత్రి 10 కిలోమీటర్లు వెళ్లడం కోసం కూడా హెలికాప్టర్లో వెళ్తాడు గాని ఈ యొక్క గుంతలు కప్పి రోడ్లపై ప్రయాణించడనీ ఇది ఎంత దురదృష్టకమైన విషయమో రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు రాబోయేటటువంటి సార్వత్రిక ఎన్నికల్లో ఈ అధికార పార్టీని ఓడించి జగన్మోహన్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పడానికి రాష్ట్ర ప్రజల సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉత్త నాగ జగదీష్ , ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి రాజన రమేష్ , అచ్యుతాపురం మండలం మాజీ జడ్పిటిసి సభ్యులు జనపరెడ్డి శ్రీనివాసరావు అచ్చుతాపురం మండలం జనసేన పార్టీ అధ్యక్షులు బైలపూడి. రామదాసు , నియోజకవర్గ వీర మహిళ మోటూరు శ్రీ వేణి , సీనియర్ నాయకులు పైల రాము నాయుడు , జనసేన పార్టీ మండలాల అధ్యక్షులు పప్పల నూకన్న దొర , లాలం సోమునాయుడు , బొద్దపు శ్రీనివాసరావు , తెలుగుదేశం పార్టీ మండలాల అధ్యక్షులు జనపరెడ్డి నర్సింగరావు , వసంతవాడ దిన్ బాబు ,డ్రీమ్స్ నాయుడు ఆడారి మంజు , ఇరు పార్టీల ముఖ్య నాయకులు జన సైనికులు వీర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## జనసేన తెలుగుదేశం పార్టీల ఆధ్వర్యంలో గుంతల ఆంధ్ర ప్రదేశ్‌కు దారేది కార్యక్రమం




మీ మాడుగుల నవంబర్ 18 మేజర్ న్యూస్:మాడుగుల మండలంలో ఘాట్ రోడ్డు జంక్షన్ నుంచి సురవరం గ్రామం వరకు అధ్వానంగా ఉన్న రోడ్లమీద జనసేన పార్టీ సమన్వయకర్త రాయపురెడ్డి కృష్ణ -తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త పివిజి కుమార్ ల ఆధ్వర్యంలో 4 మండలాల జనసేన మరియు తెలుగుదేశం నాయకులు సమక్షంలో గుంతల ఆంధ్రప్రదేశ్ కు దారేది అనే కార్యక్రమం సురవరం ప్రధాన రహదారిపై ఇరు పార్టీ నాయకులు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సమన్వయకర్త రాయపురెడ్డి కృష్ణ మాట్లాడుతూ ఒక్క మాడుగుల నియోజకవర్గంలోనే కాదు యావత్ ఆంధ్ర రాష్ట్రంలోనే రోడ్లు అద్వైన్యంగా ఉన్నాయని ప్రధాన రహదారులపై కూడా రవాణా సౌకర్యం అస్తవ్యస్తంగా తయారయ్యి గర్భిణీ స్త్రీలకు గాని ప్రజలకు గాని చాలా ఇబ్బందులు గురవుతున్నారని రవాణా సౌకర్యం సక్రమంగా లేకపోవడం వల్ల రాష్ట్ర అభివృద్ధికి కూడా గండి పడుతుందని మాడుగుల నియోజకవర్గ ఎమ్మెల్యే , మంత్రివర్యులు బూడి ముత్యాల నాయుడు కళ్ళు మూసుకొని ఉన్నారా లేకపోతే గాఢ నిద్రలో ఉన్నారా అని చెప్పి ఎద్దేవా చేశారు. తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పివిజి కుమార్ గారు మాట్లాడుతూ విశాఖపట్నం నుంచి పాడేరుకు వెళ్లే ప్రధాన రహదారి ఇది ఇటువంటి రహదారిని కూడా కొత్త రోడ్డు వేయడానికి నిధులు లేకపోతే కనీసం మరమ్మత్తులు చేయడానికి అయినా సరే ఈ వైసీపీ ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడం అలాగే ఇక్కడ స్థానికంగా ఉన్న ఎమ్మెల్యే ఆయన రాష్ట్రానికి ఉప ముఖ్యమంత్రి అయి ఉండి కూడా నియోజకవర్గంలో రోడ్లమీద కనీసం దృష్టి సారించకపోవడం చాలా దుర్మార్గమని అందుకే జనసేన పార్టీ తెలుగుదేశం పార్టీ కలిసి ఉమ్మడిగా ఈ యొక్క రోడ్ల కోసం నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందని జనసేన తెలుగుదేశం పార్టీ నాయకులు సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ఎంపీటీసీలు సర్పంచులు జిల్లా నాయకులు మండల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# బిసి లను నమ్మించి ద్రోహం చేసేది జగన్ రెడ్డే



అనకాపల్లి, మేజర్ న్యూస్:బీసీలకు జగన్ రెడ్డి ప్రభుత్వం నమ్మక ద్రోహం చేసిందని, వారిని నమ్మించి మోసం చేసిందని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగజగదీశ్వరరావు వైసీపీ ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు. నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలని జగన్ రెడ్డి ప్రతి సమావేశాల్లో మాట్లాడు తున్నారని, మాటల్లోనే తప్ప చేతుల్లో కన్పించలేదని కీలకమైన పదవులన్ని జగన్ రెడ్డి సామాజిక వర్గం వారికే, నని ఆయన అన్నారు. బడుగులకు నామమాత్రం పదవులే, బీసీలకు 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి,విజయవాడ గొల్లపూడి లో ఒక భవనంలో అన్ని కార్పొరేషన్ లు ఒకే చోట ఉంచారన్నారు. ఇంతకు మించి వారికి విధులు లేవు నిధులు లేవు, వారిని ఉత్సవ విగ్రహాల ఉంచారే తప్ప ఒక్క బీసీకి ప్రయోజనం కలిగించలేదని నాగ జగదీష్ ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ముఖ్యమైన కార్పొరేషన్ పదవులు కీలకమైన శాఖలకు తమ రెడ్డి సామాజిక వర్గానికి కేటాయించి, బీసీలకు ఎటువంటి ప్రయోజనం లేని కార్పొరేషన్ పదవులు కట్టబెట్టారని ఆరోపించారు . నియంతృత పోకడలతో ఉన్న జగన్ రెడ్డి పెత్తందారీ వ్యవస్థ ను బీసీలపైనే చూపిస్తున్నారని ఎన్నికలకు ముందు వారిని వాడుకుని ఆశలు చూపించి అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలకు మడం తిప్పేసారని వచ్చే ఎన్నికల్లో బీసీ ఎస్సీ ఎస్టీలు తగిన రీతిలో బుద్ధి చెప్పుతారని నాగ జగదీష్ అన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ బిసి సెల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గింజల లక్ష్మణరావు, రేసపూడి రమణ, టిడిపి రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షులు పూతి కోటేశ్వరరావు, అనకాపల్లి పార్లమెంటు కోఆర్డినేటర్ గుర్రం నూకరాజు, ఎంపిటిసి కనకరావు పాల్గొన్నారు

## పార్టీలను పట్టించుకోం ప్రజలే ముఖ్యం.. ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు



అచ్యుతాపురం నవంబర్ 18 మేజర్ న్యూస్: అచ్చుతాపురం మండల కార్యాలయంలో మండల ఎమ్ పి పి కోన సంధ్యా బుజ్జి ఆధ్వర్యంలో శనివారం మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి యలమంచిలి ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు పాల్గొన్నారు.అయిన మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలుకే అందుతున్నాయని అన్నారు.ఏ పార్టీ అయినా సరే అర్హత ఉంటే వారికి సంబంధించిన అధికారులు ప్రజలకు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నారు.సర్వసభ్య సమావేశంలో ఎమ్ పి టి సి లు, సర్పంచ్లును పంచాయతిలలో ఏమి అయిన సమస్యలు ఉంటే చెప్పమన్నారు.అ సమస్యలు పై వెంటనే సంబంధిత అధికారులును అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల ఎమ్ పి పి కోన సంధ్యా బుజ్జి, జెడ్ పి టి సి లు లాలం రాంబాబు, నర్మల కుమార్, సర్పంచ్ లు, ఎమ్ పి టి సి లు, మండల అధికారులు పాల్గొన్నారు.

# దత్తత గ్రామాలను కానిస్టేబుల్స్ తరచుగా సందర్శించాలి.

### ఫిర్యాదుదారుల పట్ల మర్యాద పూర్వకంగా వ్యవహరించాలి.

### జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ.

### మిస్సింగ్ కేసులు, అన్ ఐడెంటిఫైడ్ డెడ్ బాడీల కేసులను త్వరితగతిన దర్యాప్తు చేసి ట్రేస్ చేయాలి.




అనకాపల్లి, నవంబర్ 18, మేజర్ న్యూస్: జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఐపీఎస్ ఆధ్వర్యంలో నెలవారీ నేర సమీక్షా సమావేశం శనివారం నిర్వహించారు. దర్యాప్తు లో ఉన్న సాధారణ, తీవ్రమైన, ముఖ్యమైన కేసులు, ప్రాపర్టీ కేసులు, పోక్సో యాక్ట్ కేసులు, 174 సి.ఆర్.పి.సి కేసులు, గంజాయి కేసులు, మిస్సింగ్ కేసులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమీక్షించి, ఆయా కేసుల్లో దర్యాప్తు పెండింగులో ఉండడానికి గల కారణాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకొని, త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయుటకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మిస్సింగ్ కేసులు, అన్ ఐడెంటిఫైడ్ డేడ్ బాడీస్ కేసులను త్వరితగతిన దర్యాప్తు చేసేందుకుడి.సి.ఆర్.బి, ఎస్.సి.ఆర్.బి లలో గల కేసులతో కంపేర్ చేసి చూసి, ముఖ్య కూడళ్లు, రైల్వే స్టేషన్, బస్ స్టేషన్ లలో మిస్సింగ్ వ్యక్తి, అన్ ఐడెంటిఫైడ్ డేడ్ బాడి ఫొటోస్, వారి యొక్క వివరాలు గల పోస్టర్ లను అతికించి ట్రేస్ చేయాలన్నారు. స్పెషల్ టీం లను ఏర్పాటు చేసి పెండింగ్ నాన్ బైలబుల్ వారంట్లను ఎగ్జిక్యూట్ చేయటం ద్వారా నిందితులు ఇతర నేరాలకు పాల్పడకుండా అరికట్టవచ్చన్నారు. గంజాయి ఇతర ముఖ్యమైన కేసులలో ఉన్న నిందితులపై త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి కోర్టులో శిక్షలు పడేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో దత్తత గ్రామాల కానిస్టేబుల్స్ తరచూ ఆయా గ్రామాలను సందర్శిస్తూ గ్రామంలో జరిగే సంఘటనలకు సంబంధించి ముందస్తు సమాచారం సేకరించి, ఎప్పటికప్పుడు స్థానిక ఎస్.హెచ్.ఓ కు తెలియజేసి ఎటువంటి గొడవలు, వర్గ విభేదాలు, రాజకీయ సంఘర్షణలు, అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చూడాలన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, ఎన్ఫోర్స్మెంట్ కేసు లైన డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ తదితర కేసులు నమోదు చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చు ఫిర్యాదుదారుల పట్ల మర్యాద పూర్వకంగా వ్యవహరించాలన్నారు. వారు ఇచ్చిన ఫిర్యాదు పై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ శాఖ పై ప్రజలకు గౌరవం కలిగే విధంగా, వారి సమస్యను నిర్భయంగా చెప్పుకునే విధంగా పోలీసు అధికారులు విధులు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో ప్రతిభ కనబరిచిన 24 మంది అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలతో జిల్లా ఎస్పీ సత్కరించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ (పరిపాలన) బి.విజయ భాస్కర్, అదనపు ఎస్పీ (క్రైమ్స్) పి.సత్యనారాయణ రావు, అసిస్టెంట్ కలెక్టర్ స్మరణ రాజ్ ఐఏఎస్, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ వి.సుబ్బరాజు, డి.టి.సీ డీఎస్పీ పి.శ్రీనివాసరావు, ఏ.అర్ డీఎస్పీ పి. నాగేశ్వరరావు, ట్రైనీ డీఎస్పీ జి.భాగ్యరెడ్డి, ఇన్స్పెక్టర్లు లక్ష్మణ్ మూర్తి, చంద్రశేఖర్, పైడపు నాయుడు, అప్పలనాయుడు, సతీష్, ఎస్సైలు రఘువర్మ, ప్రసాద్, భీమరాజు, జిల్లా సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు

## దళిత యువకుడుపై దాడి ఘటన పై రెండవ రోజు కొనసాగిన విచారణ



రావికమతం నవంబర్18 మేజర్ న్యూస్: మండలంలో మర్రి వలస గ్రామానికి చెందిన దళిత యువకుడు పై దాడికి సంబంధించి విచారణ రెండవ రోజు శనివారం కూడా డిఎస్పి సుబ్బరాజు చేపట్టారు గురువారం రాత్రి ఈ గ్రామానికి చెందిన వారా కన్నయ్య అలియాస్ నాయుడు పై నలుగురు వ్యక్తులు దాడికి పాల్పడిన విషయం తెలిసిందే ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు విషయం కూడా తెలిసిందే కేసుకు సంబంధించి బాధితుని తల్లి నుంచి మరిన్ని వివరాలు సేకరించారు ఆసుపత్రి లో శికిత్స పొందు తున్న బాధిత కన్నయ్య నుంచి కూడ వివరాలు సేకరించారు. కేసు రాజీ కాకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని అపరిచితులు ఫోన్లో బెదిరిస్తున్నారని బాధితుడు కన్నయ్య డీఎస్పీ దృష్టికి తెచ్చారు దీనిపై స్పందించిన ఆయన బాధిత కుటుంబానికి రక్షణ కల్పిస్తామని, మెరుగైన వైద్య సేవలు అందజేస్తామన్నారు అలాగే ప్రభుత్వ సహాయం కై ప్రతిపాదనలు పంపుతామన్నారు . ఇదిలా ఉండగా బాధిత దళిత యువకుని కుటుంబా నికి ప్రభుత్వ సాయం తక్షణమే అందించాలని, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ మెంబర్ మార్తి అప్పలరాజు, దళిత సేవా పరి రక్షణ జిల్లా అధ్యక్షులు యాదగిరి దాస్, అంబేద్కర్ ఇండియా మిషన్ నర్సీపట్నం డివిజన్ కార్యదర్శి సాల్మన్ రాజు తదితరులు డిమాండ్ చేశారు.

## ఫార్మా ఠాగూర్ పరిశ్రమంలో ప్రమాదం

### - ట్యాంక్ నుండి లీకైనసాల్వెంట్ లో పడిన కార్మికుడు




పరవాడ నవంబర 18 మేజర న్యూస ఫార్మాసిటిలో ఠాగూర లేబరేటరి హెచ సి ఎల్ ట్యాంక్ లీక్ అవుతున్నట్లు గుర్తించి బోల్ట్ బిగిస్తుండగా ఒకసారిగా సాల్వెంట్ పెద్ద ఎత్తున బయటకు రావడం దీంట్లో ఒక కార్మికుడు గాయాల పాలైన సంఘటన శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. ప్రమాద స్థలాన్ని పరిశీలించిన వారు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఠాగూర్ ఫార్మాలో గలహెచ్ సి ఎల్ ట్యాంక్ లీక్ అవుతున్నట్లు గుర్తించి బోల్ట్ బిగిస్తుండగా ఒకసారిగా సాల్వెంట్ పెద్ద ఎత్తున బయటకు రావడం దీంట్లో అక్కడ పనిచేస్తున్న కార్మికుడు సాయిరాం 31 గాయపడటంతో విశాఖ ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించా రు. సాయిరాం కి మెరుగైన వైద్యం అందించాలని హాలో కార్మిక సంఘాల నాయకులతోపాటు సిఐటి సిఐటియు నాయకులు గని శెట్టి ప రి శ్రమ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు .గతంలో కూడా ఈ పరిశ్రమలో ఒక కార్మికుడు మృతి చెందాడని గని శెట్టి తెలిపారు .ఈ ప్రమాదంపై సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు భద్రత ప్రమాణాలకు పాటించని యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు దీనిపై జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తున్నట్లు గని శెట్టి తెలిపారు.

## నాటుసారా బట్టీలపై పోలీసులు మెరుపుదాడి

### 1200 లీటర్ల బెల్లం పులుపు ధ్వంసం



కొయ్యూరు నవంబర్ 17 మేజర్ న్యూస్ : నాటుసారా స్థావరాలపై కొయ్యూరు పోలీసులు మెరుపు దాడులు నిర్వహించి సారా తయారీదారుల గుండెల్లో గుబులు పుట్టిస్తున్నారు. ఆపరేషన్ పరివర్తన కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాలతో నాటుసారా నిర్మూలనే ధ్యేయంగా కొయ్యూరు మంప పోలీసులు దాడులు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగానే ముందస్తు సమాచారంతో సురేంద్రపాలెం గ్రామ శివారులలో నాటుసారా తయారీ బట్టీలపై సిఐ స్వామి నాయుడు ఆధ్వర్యంలో కొయ్యూరు మంప ఎస్ఐలు రాజారావు లోకేష్ కుమార్ లు తమ సిబ్బందితో దాడులు నిర్వహించారు. నాటుసారా తయారీకి సిద్ధంగా ఉంచిన 1200 లీటర్ల బెల్లం పులుపును వంట సామాగ్రి సార నిల్వ ఉంచే డ్రమ్ములను ధ్వంసం చేశారు. సారా తయారీ క్రయవిక్రయాలకు ఎవరు పాల్పడిన కఠిన చర్యలు తప్పవని, ధ్వంసం చేసిన బట్టి నిర్వాహకులను గుర్తించి కేసు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని సిఐ స్వామినాయుడు ఎస్సైలు రాజారావు లోకేష్ కుమార్ హెచ్చరించారు.

## ఆర్థిక సాయం అందజేసిన యువకులు

### 22000రూపాయలు సహాయం



నక్కపల్లి(మేజర్ న్యూస్):బంగారమ్మపేటగ్రామంలో సూరాడ భూలోకమ్మ పూరిళ్ళు ఆగ్నికి దగ్ధం అయిన విషయం తెలిసిందే. వీళ్ళ పరిస్థితి తెలుసుకున్న బంగారమ్మపేట యువకులు వారికి చేతనైనా సహాయం అందించాలని అనుకొని వారి కుటుంబానికి22000రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.వారిలో కొవిరి రాజబాబు,యజ్జలకాశి,కొవిరి నల్ల,కొవిరి మల్లి,కొవిరి స్వామి,కొవిరి శ్రీను,కొవిరి వెంకటెష్ తదితరులు ఉన్నారు.

## సామాజిక సాధికార యాత్రను విజయవంతం చేయండి..



అచ్యుతాపురం నవంబర్ 18 మేజర్ న్యూస్:బీసీ, ఎ స్సీ, ఎస్టీ మైనార్టీ సామాజిక వర్గాల వారికి వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మేలు వివరిస్తూ చేపట్టిన సామాజిక సాధికార యాత్ర అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం అచ్యుతాపురం 20.11.2023న సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు చేరును. స్థానిక శాసనసభ్యులు ఎమ్మెల్యే కన్నబాబు రాజు ఆధ్వర్యంలో మధ్యాహ్నం 3:00 గంటలు కు అచ్చుతాపురం జంక్షన్ లో జరుగు భారీ బహిరంగ సభకు వైఎస్ఆర్ సీపి ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రివర్యులు బూడి ముత్యాల నాయుడు ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రివర్యులు అనకాపల్లి ఇంచార్జ్ మంత్రివర్యులు పీడిక రాజన్న దొర ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖమాత్యులు బొత్స సత్యనారాయణ రెవెన్యూ శాఖమాత్యులు ధర్మాన ప్రసాద్ భారీ పరిశ్రమలో మరి ఐటీ శాఖమాత్యులు గుడివాడ అమర్నాథ్ ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ సత్య వతి

## గ్రంధాలయంలో మ్యూజికల్ చైర్ పోటీలు.



దుంబ్రిగుడ మేజర్ న్యూస్:- చందాలయ్య వారోత్సవాల్లో భాగంగా స్థానిక మండల కేంద్రంలోని జిల్లా శాఖ గ్రంథాలయంలో శనివారం 5వ రోజు మ్యూజికల్ చైర్ ఆటల పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో స్థానిక గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల, కేజీబీవీ పాఠశాల విద్యార్థినిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారిని ఎస్ సునీత మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో కూడా రాణించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది కె సుబ్బారావు, ఉపాధ్యాయులు విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు.

# రసాబాసాగా మారిన మండల సర్వసభ్య సమావేశం



**మాకవరపాలెం, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** మాకవరపాలెం ఎంపిపి రుత్తల సత్యనారాయణ అధ్యక్షతన శనివారం జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం రసాబాసాగా మారింది. ఈ సమావేశంలో ఆర్‌డబ్ల్యూజెఇ శివారెడ్డి మాట్లాడుతూ చామంతిపురం సర్పంచ్ బడ్డు గోవిందు కలుగజేసుకొని జీవన్‌మిషన్ పనుల్లో నాణ్యత లేదని, పైపులు మరమ్మత్తులకు గురవుతున్నాయని చెప్పారు. అలాగే శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు పంచాయతీలో అభివృద్ధి రద్దు చేయించారని ప్రశ్నించడంతో వైసిపికి చెందిన సర్పంచ్‌లు వాగ్వివాదానికి దిగారు. దీంతో మండల సమావేశం ఒక్కసారిగా వేడెక్కింది. ఇరువర్గాల వాగ్వివాదం తారాస్థాయికి చేరడంతో ఎస్సై రామకృష్ణరావు వచ్చి గొడవను సర్దుమనిగించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ప్రసాదరావు, ఇన్‌చార్జ్ ఎంపిడిఒ సీతా మహాలక్ష్మీ, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# వజ్రగడలో 20 మద్యం బాటిళ్లు స్వాధీనం

**మాకవరపాలెం, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** మాకవరపాలెం మండలం వజ్రగడలో 20 మద్యం బాటిళ్లు స్వాదీనం చేసుకున్నామని మాకవరపాలెం ఎస్సై రామకృష్ణారావు తెలిపారు. వజ్రగడ గ్రామానికి చెందిన తమరాన శ్రీను బెల్టు దుకాణ: నిర్వహిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు దాడి చేశామన్నారు. ఈ దాడిలో 20 బాటిళ్లు స్వాదీనం చేసుకొని శ్రీనుపై కేసు నమోదు చేశామన్నారు.

## యువత మత్తు పదార్థాలకు
# దూరంగా వుండాలని అవగాహన



**నర్సీపట్నం, నవంబరు 18, మేజర్‌న్యూస్:** గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా నర్సీపట్నం శాఖా గ్రంథాలయం లో శనివారం ఇంటర్మీడియట్ ఉన్నత విద్యార్థులకు మత్తు పదార్థాలు యువతపై ప్రభావం అనే అంశంపై వక్తృత్వం దేశభక్తి గీతా లు పోటీలు నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలికల) ఉన్నత పాఠశాల విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. న్యాయనిర్ణేతలుగా బుచ్చింపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్, పీవీకనకరాజు, వ్యవహరించారు. కార్యక్రమంలో విశ్రాంత గ్రంథాలయాధికారి జి.మురళీకృష్ణ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# సెల్ టవర్ నిర్మాణం జరిగితే ప్రాణాలు వదులుతాం

## పొర్లు పాలెం గ్రామస్తులు హెచ్చరిక

**రావికమతం, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** కనీస సౌకర్యాలు కల్పించలేని ప్రభుత్వం సెల్ టవర్ నిర్మాణానికి ఉత్సాహం చూపడం పట్ల పొర్లు పాలెం గ్రామస్తులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో తట్టబంద పంచాయతీ పొర్లు పాలెం గ్రామంలో సర్వేనెంబర్ 39 -2 ప్రభుత్వ స్థలంలో బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్ నిర్మాణానికి అవసరమైన స్థలం అప్పగించుటకు తాసిల్దార్ మహేశ్వర రావు సర్వే సిబ్బందితో పాటు శనివారం వెళ్లారు. విషయం తెలుసుకున్న ఎంగలి వెంకన్న రాజారావు తదితర గ్రామస్తులు బిఎస్ఎన్ఎల్ టవర్ నిర్మాణానికి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సెల్ టవర్ నిర్మాణం వలన తాము ప్రాణాంతక వ్యాధులకు గురవుతామని ఆందోళన వ్యక్తం చేశారు ఈ కారణంగా టవర్ నిర్మాణం చేయొద్దని నిరసన వ్యక్తం చేశారు ఇదిలా ఉండగా తమ గ్రామస్తులు ఫ్లోరైడ్ త్రాగు నీరు వలన వివిధ రోగాలకు గురవుతున్నామని ఈ సమస్యకు పరిష్కారానికి రక్షిత మంచినీటి పథకం నిర్మించాలని, శిధిలమైన పాఠశాల భవనం స్థానంలో కొత్త భవనం నిర్మించాలని, అంగన్వాడి కేంద్రం మంజూరు చేయాలని గత కొంతకాలంగా ప్రజా ప్రతినిధులను కోరుతున్నామన్నమని వీటిపై ఎటువంటి స్పందన లేదని గ్రామస్తులు తాసిల్దార్ దృష్టికి తీసుకొచ్చారు ప్రభుత్వం దయతలిచి తమ తమ అవసరాలకు నిధులు మంజూరు చేస్తే వీటి నిర్మాణం కోసం ప్రస్తుతం సెల్ టవర్ నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాన్ని తమ గ్రామస్తులంతా కేటాయించుకోవాలని తీర్మానించుకున్నామన్నారు. దీనికి విరుద్ధంగా సెల్ టవర్ నిర్మాణానికి స్థలం అప్పగిస్తే ప్రాణత్యాగానికైనా సిద్ధమని హెచ్చరించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మహేశ్వరరావు మాట్లాడుతూ టవర్ నిర్మాణానికి స్థలం



కేటాయించాలన్న జిల్లా కలెక్టర్ ఆదేశాలు మాత్రమే తాము అమలు చేస్తున్నామని దీనిలో తమ వ్యక్తిగత ప్రయోజనాలు ఏమీ లేవని ప్రజలకు వివరించారు. ఈ గ్రామంలో ప్రభుత్వ భూమి వేరే ప్రాంతాల్లో ఉందని గ్రామస్తులు అంగీకారంతో నే సెల్ టవర్ నిర్మిస్తామని తెలిపారు. సర్పంచ్ అభ్యంతరం పంచాయతీ పరిధిలో సెల్ టవర్ నిర్మాణానికి పంచాయతీ ఆమోదం తీసుకోకపోవడంపై సర్పంచ్ గోకివాడ రమణ ఆగ్రహం వ్యక్తం చేశారు తన పరిధిలో ఎటువంటి అభివృద్ధి పనులు చేపట్టిన శాశ్వత నిర్మాణాలు తలపెట్టిన విధిగా పంచాయతీ ఆమోదం పొందవలసి ఉందన్నారు దీనికి విరుద్ధంగా వ్యవహరించిన ప్రభుత్వ శాఖ అధికారులపై పంచాయతీరాజ్ చట్టప్రకారం తగు చర్యలు తీసుకోవాలని కార్యదర్శికి ఆదేశాలు జారీ చేశామన్నారు.


# పిఎసిఎస్ కార్యాలయంలో సహకార వారోత్సవాలు

## పిఎసిఎస్ సీఈవో గుంప స్వామి



**గరుగుబిల్లి, నవంబరు 18, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయంలో నిర్వహిస్తున్న 70వ అఖిలభారత సహకార వారోత్సవాలలో భాగముగా పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ మేరకు శనివారం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయం ఆవరణలో సీఈవో నడుపూరు గుంపు స్వామి జెండాను ఎగురవేశారు అనంతరం జరిగిన సమావేశంలో సీఈఓ గుంపస్వామి మాట్లాడుతూ ఈనెల 20వ తేదీ వరకు ప్రాథమిక వ్యవసాయ పరచ సంఘం కార్యాలయంలో అఖిల భారత సహకార వారోత్స వాలను నిర్వ హిస్తున్నామన్నారు. అదేవిధంగా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ద్వారా రైతులకు అవసరమైన వ్యవసాయ రుణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. సహకార శాఖ ద్వారా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయడం జరుగు తుందన్నారు. సహకార వ్యవస్థ విజయాలను ప్రచారం చేయనున్నామని తెలిపారు. ప్రజలందరిని సహకార వ్యవస్థలో భాగస్వాములను చేయడం జరుగుతుందని అదే విధంగా సహకార శాఖ అందిస్తున్న సేవలను ఈ కార్యక్రమంలో భాగంగా తెలియజేయడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ సిబ్బంది సింహాచలం,బొత్స రవి, తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబరులో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు



**గొలుగొండ, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలపై గొలుగొండ మండల పరిషత్ కార్యాలయంలో శనివారం గ్రామ వలంటీర్లకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ డేవిడ్‌రాజు మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీ నుంచి ఈ పోటీల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమౌతుందన్నారు. ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, బాట్మింటన్, వాలీబాల్ పోటీలు జరుగుతాయన్నారు. ఆసక్తి గల వారికి గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఒపిఆర్‌డి రఘురాం, పిడి టివి.రమణ, వలంటీర్లు పాల్గొన్నారు.

# బాబు షూరిటి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

కొయ్యూరు నవంబర్ 17 మేజర్ న్యూస్: మండలంలోని బూదరాళ్ల పంచాయతీ మారుమూల బాలరేవుల గ్రామంలో ఈనెల 20న నిర్వహించనున్న బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెదేపా మండల అధ్యక్షుడు గొలిసింగి సత్యనారాయణ కోరారు. పాడేరు నియోజకవర్గం తెదేపా ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఆదేశాలతో మారుమూల గ్రామాలలో ప్రజలకు వైసిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు వైఫల్యాలను తెలియపరచి గత తెదేపా ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని వివరించే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున మండలంలో గల క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిలు బూత్ కన్వీనర్లు సేవా మిత్రలు గృహ సారథులు పార్టీ సీనియర్ నేతలు సర్పంచులు మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు అభిమానులు విధిగా హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ప్రభుత్వ మద్దతు ధరకు
# రైతులు ధాన్యం విక్రయించాలి


## రావుపల్లి సర్పంచ్ మహేష్



**గరుగుబిల్లి, నవంబరు 18, మేజర్‌న్యూస్:** రైతులు పండించిన ధాన్యమును ప్రభుత్వ నిర్ణయించిన మద్దతు ధరకే విక్రయించాలని మండల పరిధిలోని రావుపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్) అన్నారు. మండల పరిధిలోని రావుపల్లి గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో శనివారం ధాన్యం కొనుగోలుకు సంబంధించి రైతులతో అవగాహన సదస్సు జరిగింది. ఈకార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ మహేష్ మాట్లాడుతూ మద్దతు పెంచిందని పేర్కొన్నారు. దళారీ వ్యవస్థకు తావివ్వకుండా నేరుగా కొనుగోలు కేంద్రాలకు ధాన్యమును విక్రయించాలని కోరారు. ధాన్యం విక్రయించిన అనంతరం ప్రభుత్వం నేరుగా రైతులు ఖాతాల్లోకి నగదును జమ చేస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రైతు పక్షపాతి అని ఈమేరకు రైతుల ఇబ్బందులను తొలగించేందుకు రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతుల పండించిన ధాన్యమును రైతు భరోసా కేంద్రాలు ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కుసిరెడ్డి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలు పై
# 30 గంటల నిరాహార దీక్ష జయప్రదం చేయండి

## సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు



**గొలుగొండ, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలు పై 30. గంటల నిరాహార దీక్ష జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు పిలుపునిచ్చారు. శనివారం గొలుగొండ సాయిబాబా గుడి వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆధ్వర్యంలో 30 గంటల నిరాహార దీక్ష వాల్ పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా రామునాయుడు మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ విరమించుకొని, కడప ఉక్కు పరిశ్రమ పనులు ప్రారంభించి న్యాయం చేయకపోతే ఓటర్లు తగిన బుద్ధి చెబుతారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలు ముందు ప్రజానీకానికి ప్రత్యేక హోదా తెస్తామని, విభజన హామీ చట్టాల నెరవేరుస్తామని ప్రభుత్వ పరిశ్రమలు, ప్రభుత్వ ఆస్తులను కాపాడి ప్రజా సంక్షేమ పాలన సమాంతరంగా చేస్తామని రైతాంగానే కాపాడుతామని, విద్యా వ్యవస్థ విద్యార్థి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని అన్ని రంగాలకు ఎన్నెన్నో మాయమాటలు చెప్పి గద్దికెక్కిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రశ్నించే వారిపై అక్రమ అరెస్టులతో ప్రజాధనాన్ని ఖూనీ చేస్తూ పరిపాలన చేస్తున్నారని, దీనికి వ్యతిరేకంగా ఈనెల 20,21 వ తేదీన గాజువాకలో 30 గంటల నిరాహారదీక్ష జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి.గురు బాబు, జిల్లా రైతు సంఘం నాయకులు మేకా సత్యనారాయణ, మేకా భాస్కరరావు, ఎస్.వాసుదేవరావు, గోల్కండ సత్యనారాయణ, జి. సత్యనారాయణ, మత్రి అప్పలనాయుడు, దొర, రాంబాబు, లగుడు బాబులు తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే నాలుగు మండలాల్లో
# కాంగ్రెస్ కమిటీల ఏర్పాటు

## - తనకాల అనంతరావు



**మునగపాక, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొడ్డు శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఎలమంచిలి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాలకు పూర్తిస్థాయి కమిటీ వేయడం జరుగుతుందని తనకాల అనంతరావు తెలిపారు. మునగపాక పిఎసిఎస్ సమావేశ మందిరంలో టెక్కలి వెంకట్రావు అధ్యక్షతన శనివారం ఎలమంచిలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేషన్ మెంబర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మునగపాకను కరువు మండలంగా ప్రకటించాలని, అనకాపల్లి అచ్చుతాపురం రోడ్డు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని లేని పక్షంలో దశలవారీగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొండ్రపు అప్పారావు, ఎం.వి. ఆర్ రాహుల్ రావి రామసత్యం చౌడపల్లి సుభద్రరావు అప్పలరాజు ఎల్లపు రాము సుందరపు ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో అవార్డు స్వీకరించిన
# ఎస్ఈఆర్‌పీ సీఈవో ఇంతియాజ్

## ప్రజాసంఘాలు హర్షం



**నర్సీపట్నం, నవంబరు 18, మేజర్‌న్యూస్:** స్కోచ్ గ్రూప్ వారు నిర్వహించిన జాతీయస్థాయి సమ్మిట్ లో ఏపీకి చెందిన గ్రామీణాభి వృద్ధి శాఖ, గ్రామీణ పేదరిక నిర్మూల నా సంస్థ (ఎస్ఈఆర్‌పీ) కార్యక్రమా లకు ఏపీకి స్కోచ్ అవార్డులు లభించాయి ఈ అవార్డులను ఎస్ఈఆర్‌పీ సీఈవో ఎండీ ఇంతియాజ్ (ఐఏఎస్) స్వీకరించడంతో ప్రజా సంఘాలు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు సమాచార హక్కు చట్టం రాష్ట్ర కార్యదర్శి జక్కు నరసింహమూర్తి మాట్లాడుతూ ఢిల్లీలో స్కోచ్ గ్రూపు వారు నిర్వహించిన జాతీయస్థాయి సమ్మిట్‌లో వివిధ రంగాలలో ప్రతి కనబరిచిన ప్రాజెక్టులకు అవార్డుల ప్రధానం చేయడం జరిగిందన్నారు. ఈ అవార్డులలో గ్రామీణాభివృద్ధి శాఖ, గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ (ఎస్ఈఆర్‌పీ) కార్యక్రమాలకు మన రాష్ట్రానికి స్కాచ్ అవార్డులు లభించడం ఆనందదాయకంగా వుందన్నారు. ఇందులో భాగంగా మొదటిసారిగా వైఎస్సార్ పింఛన్ కానుకకు ప్లాటినం అవార్డు దక్కడం విశేషమన్నారు. మిగిలిన వైఎస్సార్ చేయూత మహిళ మార్టులకు గోల్డు అవార్డు ఎస్ఈఆర్‌పీ సంస్థాగత నిర్మాణం సామర్థ్యాల పెంపు (ఐబీ విభాగం)కు సిల్వర్ అవార్డు దక్కాయన్నారు. న్యూఢిల్లీలో శనివారం జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో ఎస్ఈఆర్‌పీ ముఖ్య కార్యదర్శి ఎండీ ఇంతియాజ్ ఐఏఎస్ వారు పాల్గొని ఈ అవార్డులను స్వీకరించడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ఈ అవార్డులు దక్కడపై ఆర్‌ఐటీ రాష్ట్ర కార్యదర్శి జక్కుతో పాటు ఉమ్మడి విశాఖ జిల్లా కన్వీనర్ డీ.సూరిబాబు, అల్లూరి సీతారామరాజు జిల్లా కన్వీనర్ డీ.ప్రసాద్, అనకాపల్లి జిల్లా కన్వీనర్ ఎంవీరమణ, నర్సీపట్నం డివిజన్ కన్వీనర్ డీ.వీరబాబు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## టిడిపి ఆధ్వర్యంలో గుంతల
# ఆంధ్రప్రదేశ్ కిదారేది కార్యక్రమం

## మండల టిడిపి కన్వీనర్ మధు ఆధ్వర్యంలో కార్యక్రమం



**గరుగుబిల్లి, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శనివారం గుంతలు ఆంధ్రప్రదేశ్ కుదారేది కార్యక్రమాన్ని తెలుగుదేశంపార్టీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భముగా పార్వతీపురం శ్రీకాకుళం ప్రధాన రహదారి పరిధిలోని ఉల్లిభద్ర సమీపంలో బోటుషికార్ ప్రాంతంలో తెలుగుదేశం పార్టీ అధిష్టానం పిలుపుమేరకు గతనాలుగు సంవత్సరాలుగా గుంతలు ఏర్పడి వాహనాలు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడడంతో పాటు ప్రమాదాలు జరుగుతు న్నాయని టిడిపి నాయకులు పేర్కొన్నారు. గుంతలు ఆంధ్రప్రదేశ్ కు దారేది కార్యక్రమాన్ని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అక్కేన మధుసూదనరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ విభాగం కార్యదర్శి మరడాన తవిటి నాయుడు, అరకు పార్లమెంట్ జిల్లా కార్యనిర్వాహ కార్యదర్శి ఎం బి విజయవాంకుశం, టిడిపి కార్యదర్శిపెద్దింటి పూర్ణ చంద్రరావు,అరకు పార్లమెంట్ బీసీ విభాగం ఉపాధ్యక్షులు అంబటి తవిటినాయుడు (రాంబాబు)అరకు పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు కోటా సుమన్, బొచ్చ జగదీష్, ఎం కృష్ణంనాయుడు, మరడా న నారాయణస్వామి, ఎం రామారావు, యడ్ల శ్రీనివాస రావు, తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు విద్యార్థి ఎంపిక



**అరకులోయ, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** తమ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థి కె. రాజ్ కుమార్ జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్టు స్థానిక ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర క్రీడా పాఠశాల (ఏపీ టీ డబ్ల్యూ ఆర్ బాయ్స్ స్పోర్ట్స్ స్కూల్) ప్రిన్సిపాల్ పిఎస్ఎన్. మూర్తి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల9వ తేదీ నుంచి 11వ తేదీ వరకు వరుసగా మూడు రోజులపాటు అరకులోయలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలో విద్యార్థి ఉత్తమ ఆట తీరు కనబరిచిన నేపథ్యంలో జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు విద్యార్థిను ఎంపిక చేశారని ఆయన చెప్పారు. వచ్చే నెలలో భువనేశ్వర్ లో జరగనున్న జాతీయ స్థాయి వాలీబాల్ పోటీల్లో రాష్ట్ర జట్టు తరుపున కె. రాజ్ కుమార్ పాల్గొంటున్నట్టు ఆయన తెలిపారు. జాతీయస్థాయిలో జరిగే వాలీబాల్ పోటీల్లో అంతర్రాష్ట్ర జట్టులతో తలపడనున్న గిరిజన విద్యార్థిను క్రీడా పాఠశాల ప్రిన్సిపాల్ పిఎస్ఎన్. మూర్తి, కోచ్, పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది అభినందించారు.

## విజయవాడ మాదిగల సామాజిక న్యాయ మహాసభ
# పోస్టర్ రిలీజ్ చేసిన సౌత్ ఇండియా చమార్



**చింతపల్లి, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** చలో విజయవాడ మాదిగల సామాజిక న్యాయ మహాసభ"పోస్టర్ రిలీజ్ చేసిన సౌత్ ఇండియా చమార్ (మాదిగ)మూమెంట్ ఏజెన్సీ ప్రాంతాల్లో తరతరాలుగా నివసిస్తున్న మాదిగల సమస్యల మీద"మాదిగల సామాజిక న్యాయ మహాసభ" చలో విజయవాడ పోస్టర్ రిలీజ్ చేసిన సౌత్ ఇండియా చమార్ మూమెంట్ నాయకులు. ఈ సందర్భంగా సౌత్ ఇండియా చమార్ మూమెంట్ నాయకులు ఎం రోహిత్ చమార్ మాట్లాడుతూ ఈ ఏజెన్సీ ప్రాంతాల్లో తరతరాలుగా తాత ముత్తాతల కాలం నుండి బ్రిటిష్ కాలం నుండి ఈ ప్రాంతంలో నివసిస్తున్న మాదిగలకు ప్రస్తుతం ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అందక దుర్భరమైన జీవితం గడుపుతున్నారు. అదే విధంగా రాజ్యాంగపరమైన హక్కులు, రిజర్వేషన్లు అమలు కాక విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాలలో నిర్లక్ష్యానికి గురవుతున్నారు. బ్రిటిష్ కాలంలో ఈ ప్రాంతంలో నివసించిన మాదిగలను కొండ మాదిగలుగా గుర్తించడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. కనీసం ఈ ప్రాంతంలో నివసించడానికి కూడా వీలులేని విధంగా ఉండటం చాలా దుర్మార్గంగా ఉంది అని అన్నారు. అదేవిధంగా ఈ ప్రాంతంలో నివసిస్తున్న మాదిగలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకొని సంక్షేమ పథకాలు అందజేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎంపీటీసీ చిందడా.జయలక్ష్మి, చిందడా చిన్న, గెడ్డం.సోమరాజు, పలివేల. దానియలు, పెదపూడి. నాగేశ్వరరావు, వైనాల.రాజు, చిందడా, ధారబాబు, అంబేద్కర్ కాలనీ, ప్రజలు పాల్గొన్నారు.

# తోటపల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు

## దాతల సహకారంతో అన్న సమారాధన కార్యక్రమం



**గరుగుబిల్లి, నవంబర్ 17, మేజర్ న్యూస్:** మండల పరిధి లోని తోటపల్లి గ్రామంలో పవిత్ర నాగావలి నదితీరమున వేంచేసి ఉన్నప్రముఖ పుణ్యక్షేత్రం, కలియుగ ప్రత్యక్షదైవం, ఉత్తరాంధ్రలో చినతిరుపతిగా పేరుగాంచిన శ్రీ వేంకటే శ్వర స్వామి, ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ వెంకటేశ్వర స్వామి మరియు పద్మావతి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు జరిపారు. ముందుగా శ్రీ స్వామివారికి తలనీలాలు సమర్పించి తదుపరి పవిత్ర నాగావలి నది లో స్నాన మాచరించి శ్రీ స్వామివారికి అభిషేకములు పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనంకి విచ్చేసిన భక్తులు యావన్మందికి అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ అన్నసమారాధన కార్యక్రమం మార్కొండ సీతం మునాయుడు రమణమ్మ, దంప తులు సహకారంతో అన్నసమారాధన ఏర్పాటు చేయడం జరిగిందని దేవస్థానం కార్య నిర్వాహణాధికారి వి వి సూర్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది మార్కొండ మురళినాయుడు, మరిశర్ల బలరామునాయుడు, పోలిరాజు, గంట శ్రీధర్ నాయుడు, ఆలయకమిటీ సభ్యులు మార్కొండ. ఫకీరునాయుడు, వడ్డీమహేశ్వ రరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

## గ్రంథాలయ నిర్వాహకులు మధుసూదనరావు వెల్లడి



**గరుగుబిల్లి, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని శాఖా గ్రంధాల యములో నిర్వహిస్తున్న 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా శనివారం విద్యా ర్థులకు వ్యాసరచన మరియు క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ సంద ర్భంగా మండల కేంద్రంలోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాల విద్యార్థులకు వ్యాసరచన, మరియు క్విజ్ పోటీలను నిర్వహించడం జరిగిందని శాఖ గ్రంథాలయం నిర్వాహకులు నల్ల మధుసూదనరావు తెలిపారు. వ్యాసరచన, మరియు క్విజ్ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఈనెల 20వ తేదీన గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సందర్భంగా బహుమతులను అందజేయను న్నామని పేర్కొన్నారు. విద్యార్థులకు వ్యాసరచన మరియు క్విజ్ పోటీలను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ సంధ్యారాణి ఆధ్వర్యంలో నిర్వహించా మన్నారు.

# 21వ సిపిఐ మండల సమితి సమావేశం

కొయ్యూరు నవంబర్ 17 మేజర్ న్యూస్ : భారత కమ్యూనిస్టు పార్టీ మండల సమితి సమావేశాన్ని ఈనెల 21న నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల కార్యదర్శి ఇరువాడ దేవుడు తెలిపారు. మండలంలోని బంగారంపేట పంచాయతీ గుమ్మలపాలెం గ్రామంలో నిర్వహించనున్న ఈ సమితి సమావేశంలో 2024 సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి చర్చించడం జరుగుతుందన్నారు. పాడేరు నియోజకవర్గంలో సిపిఐ అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలుస్తారని అందుకు వీలుగా తగు ప్రణాళికలు రూపొందించే విధంగా ఈ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పార్టీ కార్యకర్తలు అంతా సమిష్టిగా పనిచేయాలని దేవుడు పిలుపునిచ్చారు. కావున మండల వ్యాప్తంగా గల సిపిఐ నేతలు ముఖ్య కార్యకర్తలు సమితి సభ్యులు ఈ సమావేశానికి విధిగా హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## గ్రంథాలయంలో విద్యార్థులకు
# వ్యాసరచన డిబేట్ పోటీలు



**మునగపాక, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** 56వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాల్లో భాగంగా శనివారం మునగపాక శాఖ గ్రంథాలయంలో యుద్దాల నివారణ లో యుఎన్ఓ పాత్ర అనే అంశంపై వక్తృత్వ పోటీ, నిత్యజీవితంలో యోగ ప్రాధాన్య త అనే అంశాల మీద వ్యాసరచన పోటీ నిర్వహించడం జరిగింది సుమారు 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు న్యాయ నిర్ణేతలు గా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత శివ కోటి దుర్గ ప్రసాద్ శ్రీనివాసరావు మాస్టర్ ఆశా దేవి రిటైర్డ్ హెడ్మాస్టర్ పెంటకోట తులసి రావు మాస్టారు పాల్గొన్నారు గ్రంథాలయ అధికారి ఎల్వి రమన పాల్గొన్నారు. గణపర్తి ప్రభుత్వ గ్రంథాలయంలో గ్రంథాలయ ఇన్చార్జి లంబ అప్పల నరస ఆధ్వర్యంలో విద్యార్థులకు పాటల పోటీలు నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలు గావ్యవహరించారు.